నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 24 ఏప్రిల్ 2025 పేజీలు 8

# పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

పేదల విద్య కోసం కూటమి ప్రాధాన్యత

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ఒంగోలు, మేజర్ న్యూస్ : 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. 593 మార్కులు సాధించిన పెదపావని గురుకుల విద్యార్థిని కవితను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో 57 మంది విద్యార్థులు 575 కి పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గురుకులాలు, సంక్షేమ

మిగతా 3లో

# సమర్థవంత నేతను కోల్పోయాం



వీరయ్య చౌదరి హత్యను జీర్ణించుకోలేకపోతున్నా

పార్టీ కోసం ఎనలేని సేవలు

హంతా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మర గాలింపు

వీరయ్య కుటుంబానికి అండగా ఉంటాం

అమ్మనబ్రోలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వీరయ్య భౌతికకాయానికి నివాళి, కుటుంబానికి ఓదార్పు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాజీ ఎంపీపీ, బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యను జీర్ణించుకోలేకపోతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి సమర్థవంతమైన నాయకుడని, పార్టీ కోసం ఎంతో శ్రమిస్తూ, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని గుర్తుచేసుకున్నారు. సమర్థ నాయకత్వాన్ని ఎదుర్కోలేక హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని, నిందితులను పట్టుకునేందుకు పోలీసులు 12 బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. మండలంలోని అమ్మనబ్రోలులో వీరయ్య చౌదరి మృతదేహానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి కుటుంబసభ్యులను పరామర్శించారు. భార్య సుచరిత, కుమారుడు చంద్ర సిద్ధార్థ్‌ను ఓదార్చి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

**వీరయ్య సేవలు ఎనలేనివి**

యువగళం పాదయాత్రలో లోకేష్ వెంట 100 రోజులు పాటు నడిచారు. అమరావతి రైతుల పాదయాత్రకు అండగా నిలబడ్డాడు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నాగులుప్పలపాడు మండలంలో 10 వేల ఓట్ల మెజారిటీ తీసుకొచ్చారంటే వీరయ్య సమర్థతకు నిదర్శనం. చీరాల నియోజకవర్గ పరిశీలకునిగా పార్టీ కార్యక్రమాలు చూశారు. కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు, హత్యపై రాజకీయ, వ్యాపార కోణాల్లోనూ విచారణ చేస్తున్నారు. ఘటనపై సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. హత్యా రాజకీయాలు, హత్యలు

మిగతా 3లో





# 'పది' ఫలితాల్లో జిల్లాకు తొమ్మిదో స్థానం

**జిల్లాలో 85.43 శాతం ఉత్తీర్ణత, అత్యధికంగా ప్రథమశ్రేణి ఉత్తీర్ణత**

**మే 5 వరకు రీ కౌంటింగ్‌కు గడువు - జిల్లా విద్యా శాఖాధికారి ఏ.కిరణ్‌కుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 10వ తరగతి ఫలితాల్లో ప్రకాశం జిల్లా 9వస్థానం సాధించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. కిరణ్ కుమార్, పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ శివ కుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా విద్యార్థులు 85.43 ఉత్తీర్ణత శాతం సాధించి రాష్ట్రంలో 9 వ స్థానాన్ని సాధించారు. 29 వేల 386 మంది పరీక్షలకు హాజరు కాగా 25 వేల 103 మంది ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరం ప్రకాశం జిల్లా రాష్ట్రంలో ఏడవ స్థానం సాధించగా, ఈ సారి రెండు స్థానాలు దిగజారి 9వ స్థానానికి చేరుకోవడం విశేషం. ఈ సంవత్సరం మార్చి 17 నుండి ఏప్రిల్ 1వతేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించగా, 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు మూల్యాంకనం నిర్వహించారు. పరీక్షల అనంతరం కేవలం 23 రోజుల్లోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫలితాలను విడుదల చేసింది. కాగా ప్రకాశం జిల్లా నుండి 29వేల 386మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో బాలురు 14 వేల 880 మంది కాగా, బాలికలు 14 వేల 506 మంది. కాగా బాలురు 12వేల 480 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 12వేల 623 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలురు 83.87శాతం, బాలికలు 87.02శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 25వేల 103మంది ఉత్తీర్ణత సాధించగా, మొదటి శ్రేణిలో 21 వేల 661, ద్వితీయ శ్రేణిలో 2 వేల 570మంది ఉత్తీర్ణత సాధించారు.



**500పైన మార్కులే అధికం**

ఈసారి పదవతరగతి పరీక్షల్లో 500 మార్కులు అధికంగా వచ్చినవాళ్ళే కనిపిస్తున్నారు. కేవలం గణితం, భౌతికశాస్త్రం వంటి సబ్జెక్ట్‌లలోనే కాకుండా తెలుగు, ఇంగ్లీష్ వంటి అంశాల్లో కూడా 100కు 100కు సాధించిన విద్యార్థుల సంఖ్య అధికంగా కనిపిస్తోంది. మొత్తం మీద విద్యార్థుల సామర్థ్యం పెరిగిందో... లేక మూల్యాంకనం సునాయాసం అయిందో తెలియదు కానీ మొత్తం మీద చాలా మంది విద్యార్థులకు మంచి మార్కులు లభించడం విశేషం.


**ఓపెన్ స్కూల్స్‌లో 7.4శాతం ఉత్తీర్ణత**

ఓపెన్ స్కూల్ ద్వారా ఎస్ఎస్‌సి పరీక్షలకు 1184 మంది విద్యార్థులు

మిగతా 3లో

# రూ.25 లక్షలతో తాగునీరు సదుపాయం: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: చిన్న కొత్తగొల్లపాలెం గ్రామం లో జలజీవన్ మిషన్ కింద రూ.25 లక్షలతో కొళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల అమలుపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించడానికి జల జీవన్ మిషన్ కింద పనులు మంజూరు చేశామని చెప్పారు. తద్వారా సురక్షితమైన తాగునీరు ఆ గ్రామ ప్రజలకు అందుతుందన్నారు. 9 కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియ వారంలో ముగుస్తుందన్నారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద రూ. ఒక కోటి నిధులు మంజూరు చేశామన్నారు. డిఎంఎఫ్ కింద రహదారుల నిర్మాణానికి మరో రూ.3.15 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎనిమిది మందికి బిసి కార్పొరేషన్ రుణాలు మంజూరు చేశామన్నారు. 249 ఇంకుడు గుంతల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు మండలాలలో అంబేద్కర్ భవనాలకు స్థలం కేటాయింపులు జరిగాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






8 లో...

**జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గం: షేక్ రియాజ్**

## వీరయ్య హత్యను ఖండించిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గం టీడీపీ నేత,పార్టీ అధికార ప్రతినిధి,నాకు అత్యంత ఆప్తుడు, పార్టీకి విధేయుడు ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య వార్త నన్ను తీవ్రంగా కలిచి వేసింది అన్నారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ. జరిగిన హత్య సంఘటన తెలుసుకొని నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఒంగోలులోని తన కార్యాలయంలో వీరయ్య చౌదరిని దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపడం హేయమైన చర్య. ఈ దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. వారి మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకు శాంతి కలగాలని బాధాతప్త హృదయంతో ప్రార్థిస్తున్నాను. ఈ విషాద సమ యంలో వారి కుటుంబానికి నా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అడ్డగా ఉంటుంది అని తెలిపారు.

## పెసర్లంక జిల్లా పరిషత్ పాఠశాల విజయకేతనం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షలలో భట్టిప్రోలు మండలం పెసర్లంక డి కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 64 మందికి గాను 62 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపురనేని సుహిత 600 మార్కులకు గాను 594 మార్కులను సాధించి భట్టిప్రోలు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.గాజులేటి మోహిత 588,మోర్ల భవ్యశ్రీ 587,బోరుగడ్డ సన్ని 584,గురిందపల్లి స్వాతి 582,ఈపూరు లాస్య 580,గుంటూరు పూజిత 564,శొంఠి మేఘన 562 మార్కులను సాధించగా మరొక 10 మంది 500 పైగా మార్కులను సాధించారన్నారు. 97శాతం ఉత్తీర్ణతకు కారణమైన ఉపాధ్యాయ సిబ్బందిని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయదుందుభి మోగించిన విశ్వశాంతి విద్యార్థులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో భట్టిప్రోలు విశ్వ శాంతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మరోసారి విజయ దుందుభి మోగించిందని పాఠశాల కరస్పాండెంట్ ఎంపీ వెంకటరావు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫలితాలు మా విద్యార్థుల యొక్క అంకితభావానికి,వారి ఉపాధ్యాయుల యొక్క కృషికి నిదర్శనమన్నారు. ఈ సంవత్సరం మా పాఠశాల అద్భుతమైన ఫలితాలను సాధించిం దన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతతో,మా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. గోగినేని బ్లెస్సి మేఘన 594,గురిగెశెట్టి లక్ష్మీ నమ్రత 591,యం డి షేయిస్తా 590 మార్కులను సాధించారన్నారు. విద్యార్థులు మొదటి మూడు స్థానాలలో నిలిచి మార్కులు సాధించి మా పాఠశాలకు గర్వకారణంగా నిలిచారని తెలిపారు.నూరు శాతం విజయాన్ని సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను మరియు వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నామన్నారు. 500 మార్కులకు పైగా 83 మంది సాధించారని,అందరు విద్యార్థులు ఫస్ట్ క్లాస్ సాధించారని వెంకట్రావు పేర్కొన్నారు.

## ప్రపంచ పుస్తక దినోత్సవ సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మానవ ప్రగతికి మూలం పుస్తకం అని రావూరి నరసింహ వర్మ వ్యాఖ్యానించారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేట లోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన ప్రపంచ పుస్తక దినోత్సవ సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. పుస్తకం అత్యంత విలువైన వస్తువుని అందుకే కందుకూరి వీరేశలింగం చిరిగిన చొక్కా అయిన తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అని అన్నారన్నారు. పుస్తకం విలువ తెలియ చెప్పటానికి బాపట్ల లోని రసరంజని సంస్థ వ్యవస్థాపకులు బూరుగుల సంగమేశ్వర శాస్త్రి పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసి పుస్తక పఠనాసక్తిని పెంపొందించే ప్రయత్నం చేస్తున్నారన్నారు . ఈ సభలో మర్రి మాల్యాద్రి రావు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి తదితరులు పుస్తక ప్రాముఖ్యతను గురించి ఉపన్యసించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యశాలను రాష్ట్ర మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ఆకస్మిక తనిఖీ చేశారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామం లోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం స్థితిగతులు సరిగా లేవని వైద్యశాలకు వచ్చే రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని తన దృష్టికి వచ్చిందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అసహనాన్ని వ్యక్తపరిచారు.ఈ మేరకు రికార్డులను ఆయన పరిశీలించి హాజరు పట్టికలో హాజరు వేసిన వైద్యులు వైద్యశాలలో లేకపోవడంతో ఆయన విస్మయానికి గురయ్యారు.ఈ మేరకు జిల్లా వైద్యాధికారికి ఫోన్ చేసి ఇక్కడ విషయాలు సరిగా లేవని,రోగులు ఇబ్బందులు పడుతున్నారని దీనిపైన తగు చర్యలు చేపట్టాలని ఆయన ఫోన్ చేసి మాట్లాడారు.రోగుల కు సరిఅయినా సదుపాయాలు ఉండేటట్టు చూడాలి అని డాక్టర్స్ తో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భం గా ఆసుపత్రి రిజిస్టర్ ను చెక్ చేశారు.వీరి వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూ నుగుంట్లసాయిబాబా, తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,ఈవో పి ఆర్ డి టి ఉషారాణి,గ్రామ పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని ఎమ్మెల్యే ఆనందబాబు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు



బాపట్ల, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాల రవాణా వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా స్థాయి గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిపై పి.డి యాక్ట్ కేసులు పెట్టాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రభు త్వ కాలేజీలు, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలే జీలలో గంజాయి తీసుకునే వారి వివరాలను సేకరించాలని అధికారులకు చెప్పారు. ప్రజల నుండి సమాచారం సేకరించి గంజాయి సరఫ రా చేసే వారిని పట్టుకోవాలని అధికారులు చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణ కు1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఫిర్యాదులు చేయవచ్చు నని చెప్పారు. సమాచారం అందించిన ప్రజల యొక్క వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని తెలియ జేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధి కారి రాజ్ దిబోరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేత్రాలు కాపాడుకోండి కుటుంబాలలో వెలుగులు నింపండి

**- సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు**

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి మనిషికి అవయ వాలలోని నేత్రాలు ప్రధాన భూమిక పోషిస్తుందని కుటుంబాలలో వెలుగులు నింపటానికి కంటి చూపు విలువైనదని రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం రేపల్లె బార్ అసోసియేషన్ హాల్ నందు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె వారి సహకారంతో, రేపల్లె బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఫోకస్ కంటి హాస్పిటల్ యాజమాన్యం ఉచిత కంటి వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరమును ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి గీతా భార్గవి, న్యాయమూర్తులు విచ్చేసి శిబిరంను ప్రారంభించారు. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులు, న్యాయవాది గుమాస్తాలు, కోర్టు సిబ్బంది 106 మందికి ఉచితముగా ఫోకస్ వైద్యశాల డాక్టర్లు కంటి,బి.పి.షుగర్ టెస్టులు చేశారు. ఈ కార్యక్ర మానికి సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఉచిత కంటి శిబిరంను ఏర్పాటు చేసిన రేపల్లె ఫోకస్ కంటి వైద్యశాల యాజ మాన్యం ఎండి కిషోర్ ను అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, రేపల్లె ఛైర్మన్ డా.వసంతం వీర రాఘవయ్య, జాయింట్ సెక్రటరీ కరీ ముల్లా, రేపల్లె బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గరికపాటి వెంకట గిరిధర్, బార్ సభ్యులు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో సత్తాచాటిన ప్రైవేటు పాఠశాలలు



నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు, ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు

నగరం, మేజర్‌న్యూస్: పదవ తరగతి ఉత్తీర్ణతలో నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు (ప్రథమ), ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు (ద్వితీయ) స్థానాల్లో నిలిచారు. మండలంలోని ఆయా ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలకు 295 మంది హాజరుకాగా, 251 మంది ఉత్తీర్ణత పొందగా, వారిలో ప్రథమ, తృతీయ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారి వివరాలు ఎంఇఓ పులి లాజరు విడుదల చేశారు. నగరం బాలయేసు ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు సిహెచ్ జాస్మిత (590), జె. జ్యోతిశ్రీ (577), ఎం. అక్షయ్ (577) మార్కు లు సాధించారు. ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలు విద్యార్థులు పాలెం గీతిక (585), కేసన జయలక్ష్మి (583), గూడపాటి శివనాగహిందు (583), పేర్ల బిందు వైష్ణవి (580) మార్కులు పొందారు. పెద్దవరం జడ్పి హైస్కూలు విద్యార్థులు వి. లోహిత (509), టి. పవిత్ర (499), వి. ఖాతిక (498) మార్కులు, అద్దంకివారిపాలెం జడ్పి హైస్కూలు విద్యార్థులు ఎన్. మేఘన (532), ఎన్. శాంతివర్ధన్ (449), ఎం. గోపిక (438) మార్కులు పొం దారు. పిజి పాలెం జడ్పి హైస్కూలు విద్యా ర్థులు కారంకి వేదశ్రీ (570), ఎంవి గౌతమ్ (555), యేమినేడి హిందూ (552) మార్కులు, చినమట్లపూడి జడ్పి హైస్కూలు విద్యార్థులు ఎస్కె రేష్మా (548), ఎల్. షణ్ముఖప్రియ (546), ఎస్కె తహసీన్ అంజుమ్ (549) మా ర్కులు వచ్చాయి. మంత్రిపాలెం జడ్పి హైస్కూ లు విద్యార్థులు కె. షణ్ముఖి (549), పి. మౌనిక (548), సిహెచ్. మధులత (500) మార్కులు, ఉల్లిపాలెం ఎజడ్పి హైస్కూలు విద్యార్థులు జి. కవిత (582), కె. మోనిష (576), కె. లక్ష్మీసిం ధూర (557) మార్కులు పొందారు. నగరం ఎస్ఎంఆర్ఎం హైస్కూలు విద్యార్థులు పి. వెంకటనాగదుర్గాదేవి (395), కె. పద్మావతి (348) మార్కులు, ధూళిపూడి టిబి హైస్కూలు విద్యార్థులు వై. సింధు (526), పి. స్ఫూర్తి (495), కె. శ్రావ్య (486) మార్కులు పొందినట్లు ఎంఇఓ లాజరు చెప్పారు.

## జనసేన నేత రాజేష్‌పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్:వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వ యకర్త ఊసా రాజేష్ పై వేమూరు పోలీసులు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చావలి గ్రామానికి చెందిన పోతుల కొండయ్యను కులం పేరుతో దూషించుటతోపాటు నడి బజార్లో చెప్పుతో కొట్టినట్లు కొండయ్య వేమూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి రాజేష్ బినామీగ లోను పొందేందుకు సహకరించాలని కోరగా అందుకు అంగీకరించకపోవడంతో కక్ష కట్టిన రాజేష్ తన గురించి వ్యతిరేకంగా మాట్లాడుతున్నావని,ఫోన్ చేసి పిలిసి చావలి మెయిన్ రోడ్ లోని స్మశాన వాటి క వద్దకు పిలిచి దాడి చేసి చెప్పుతో కొట్టి కులం పేరుతో దూషించాడని ఫిర్యాదులో పేర్కొ న్నారని తెలిపారు.ఈ మేరకు వేమూరు పోలీ సులు కేసు నమోదు చేసినట్లు వివరిం చారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచార ణలో భాగంగా బుధవారం రేపల్లె డిఎస్పి శ్రీని వాసరావు ఫిర్యాదుదారులతో సంఘటన గురిం చి విచారణ జరిపినట్లు పోలీసులు తెలియజేశారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం: మహేష్



రేపల్లె, మేజర్‌న్యూస్: జమ్మూకాశ్మీర్ లో బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేనపార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేనపార్టీ అధ్వర్యంలో బుధ, గురు, శుక్రవారాలు 3 రోజులపాటు సంతాప కార్యక్రమాలునిర్వహించబడతాయని జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ చెప్పారు. బుధవారం జనసేనపార్టీకార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్యం పుణ్యం తెలియని పర్యాటకుల మీద విషం కక్కుతూ ఉగ్రవాదులు హతమార్చటం అన్యాయం, అక్రమం అనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దేవగిరి శంకర్ రూరల్ అధ్యక్షులు జానకిరామయ్య తదితరులు పాల్గొన్నారు.









# ఉరుకులు.. పరుగులు

**సీఎం చంద్రబాబు ఆకస్మిక రాకతో యంత్రాంగం అప్రమత్తం**

**అమ్మనబ్రోలులో వీరయ్యచౌదరి భౌతికాయానికి సిఎం ఘన నివాళి**

**సీఎం పర్యటన ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట బందోబస్తు**

**చదలవాడలో హెలీప్యాడ్, కాన్వాయ్ ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరిని నిన్న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటనలో వారికి నివాళులర్పించటానికి రానున్న నేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట బాపట్ల ఎస్పీ తుషార్ డూడి ఉన్నారు. నాగులుప్పలపాడు మండలం, చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటిక హెలిప్యాడ్ ప్రదేశం, సీఎం కాన్వాయ్ రూట్, చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. అనంతరం ఎస్పీ వీఐపీల వాహనాల రాక, సీఎం ప్రవేశం, నిష్క్రమణ స్థలాలను, హెలిప్యాడ్ నుంచి అమ్మనబ్రోలు వరకు ఉన్న రూట్ ను క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే





మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, రూట్, రూఫ్, టాప్ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహించాలన్నారు. హెలిప్యాడ్ నుంచి అమ్మనబ్రోలు వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. అధికారులు అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ వెంట బాపట్ల ఎస్పీ అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వర రావు, ఎస్ఎస్‌జీ అడిషనల్ ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ డిఎస్పీ చంద్ర శేఖర్, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐలు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.





## సమర్ధవంత నేతను కోల్పోయాం

**మొదటి పేజీ తరువాయి** చేసే వారు కాలగర్భంలో కలిసిపోతారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు రాష్ట్రంలో ఎలాంటి రాజకీయాలు నడిచాయో చూశాం. సమర్థ నాయకత్వాన్ని ఎదుర్కోలేక ఇలాంటి ఘోరాలకు పాల్పడుతున్నారు. వీరయ్య చౌదరి కుటుంబాన్ని సొంత కుటుంబసభ్యుల్లా చూసుకుంటా. ఇలాంటి ఘోరం జరగడం జీర్ణించుకోలేకపోతున్నాని ఆవేదన వ్యక్తం చేశారు.

### టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వండి

రాష్ట్రం నేరస్తులకు అడ్డా కాకూడదు కాబట్టి ప్రజలు, కార్యకర్తలు, మీడియా సహా అందరూ ఘటనపై ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బయటకు వచ్చి చెప్పేందుకు వెనకాడేవారు 9121104784 నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు' అని సీఎం చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి వెంట హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఒంగోలు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల శాసన సభ్యులు ఎంఎం స్వామి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, టిడిపి ముఖ్య నేతలు, గ్రామ నాయకులు వీరయ్యకు ఘన నివాళులర్పించారు.

## పది ఫలితాల్లో విక్రమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులకు యాజమాన్యం అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : 10వ తరగతి ఫలితాల్లో ఒంగోలులోని విక్రమ్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఉత్తమ మార్కులతో సత్తాను చాటారు. జీ. క్రిష్ణ హరిత 596 స్కూల్లో టాపర్‌గా నిలిచింది. 591 మార్కులతో కె. కసుకుర్తి హిరణ్యద, ఎస్. సోహ దిల్ కష్ 579, 550 మార్కులుపైగా 23 మంది విద్యార్థులు ఉన్నారు. 500 మార్కులుపైగా 12 మంది విద్యార్థులు



సాధించారు. అంతే కాకుండా ప్రతీ సబ్జెట్‌లో 100 మార్కులు స్కోర్ చేసి విక్రమ్ స్కూల్ విద్యార్థులు విజేతలుగా మారడంపై స్కూల్ యాజమాన్యం అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా స్కూల్లో ఉత్తమ ఫలితాల విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఎం. చిరంజీవి, స్కూల్ డైరెక్టర్ జీ. నారేంద్రబాబులు అభినందించారు.



## పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**మొదటి పేజీ తరువాయి** వసతి గృహాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించాం. గత 3 ఏళ్ల సగటుతో పోల్చితే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధిస్తూ భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలి. పేదల విద్యకే కూటమి ప్రభుత్వం మెదటి ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి లోకేశ్ విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. పేదింటి బిడ్డలు ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## 'పది' ఫలితాల్లో జిల్లాకు తొమ్మిదో స్థానం

**మొదటి పేజీ తరువాయి** హాజరు కాగా 88 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో 21వ స్థానాన్ని ప్రకాశం జిల్లా సాధించింది. ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రకాశం జిల్లా నుండి 3668 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా కేవలం 587 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

### మే 5 వరకు రీ కౌంటింగ్‌కు గడువు

విద్యార్థులు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఈనెల 26వ తేదీ నుండి మే 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని డిఇవో తెలిపారు. రీకౌంటింగ్‌కు ఒక్కొక్క సబ్జెక్ట్‌కు 200, రీవెరిఫికేషన్‌కు ఒక్కొక్క సబ్జెక్ట్‌కు వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఓపెన్ స్కూలు సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుండి 24వ తేదీ వరకు జరుగుతాయి. పరీక్ష ఫీజు ఈనెల 26నుండి చెల్లించవచ్చునని డిఇవో తెలిపారు. పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు మే 24నుండి 30వతేదీ వరకు నిర్వహించనున్నట్లు డిఇవో తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బురుజుపల్లె గ్రామంలో జరిగిన గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో మంగళవారం రాత్రి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వేద పండితులు ఆశీర్వచనాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి లక్ష రూపాయలు విరాళమివ్వగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాతి ముఖ మండప నిర్మాణానికి దాతల విరాళాలు





అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి ఇరువురు దాతలు విరాళాలను బుధవారం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి అందించారు. పంగులూరు మండలం కసాపురం గ్రామానికి చెందిన చల్లగుండ్ల రాఘవయ్య చౌదరి జ్ఞాపకార్థం వారి భార్య విజయ కుమారి, కుమారులు నరేంద్ర కుమార్, కిషోర్ బాబు 1,00,116 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడుకి అందజేశారు. విజయవాడకు చెందిన మాలంపాటి రామ కృష్ణ సీతాలక్ష్మి దంపతులు రాతి ముఖ మండపం నిర్మాణమునకు రూ 1,00,116 /- విరాళాన్ని అందించారు.

## వివాహ వేడుకల్లో కదిరి బాబురావు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారి పల్లె కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు మనవరాలు, వాకా ఆది నారాయణ లక్ష్మీనారాయణ కుమార్తె కావ్య,కళ్యాణ్ వివాహ వేడుకల సందర్భంగా బుధవారం నిజామాబా దులో జరిగిన వివాహ వేడుకల్లో కనిగిరి మాజీఎమ్మెల్యే కది రిబాబు రావు,పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడ్వకేట్ మహేందర‌రెడ్డి, కె.వి.ప్రకాశరా వు, కదిరి పార్థసారథి, కదిరి బాల కృష్ణ, వాకా ఆదినారా యణ, కదిరి కృష్ణ,షేక్ బుజ్జి(సర్పంచ్) మునగల నారా య ణరెడ్డి, యం. యస్.రా యుడు, దుగ్గని రోశయ్య, సుం కరి చంద్రయ్య, ఇరగని నేమాజి, పలువురు నాయకులు ఉన్నారు.

## మండల టాపర్‌గా వీరయ్య చౌదరి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పదో తరగతి పరీక్ష ఫలితాలు బుధ వారం విడుదల అయ్యాయి. మండల టాపర్‌గా శంకరాపురం గ్రామానికి చెందిన మేడికొండ వీరయ్య చౌదరి నిలిచారు. 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు. వీరయ్య చౌదరి ని తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు. హోలి ఫైయిత్ స్కూల్ లో పదో తరగతి చదివాడు.

# వెల్లటూరు ఛానల్ అండర్ టన్నెల్ నిర్మాణం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామం సమీపంలోని వెల్లటూరు ఛానల్ అండర్ టెన్నెల్ నిర్మాణానికి బుధవారం రాష్ట్ర మాజీమంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు శంకుస్థాపన చేసి, భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వెల్లటూరు ఛానల్ అండర్ టెన్నెల్ కొట్టుకుపోవడం జరిగిందన్నారు. ఈ అండర్ టన్నెల్ త్వరితగతిన నిర్మాణం జరగకపోతే రాబోయే కరీఫ్ సీజన్ కి దాదాపు 35 నుండి 36 వేల య కరాల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఇందులో 10 వేల య కరాలు వేమూరు నియోజకవర్గం ఆయకట్టు ఉందని, మిగిలిన 25 వేల య కరాలు రేపల్లె నియోజకవర్గ ఆయకట్టు ఉందన్నారు.ఈ రెండు నియోజకవర్గాల రైతులు ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారని ముఖ్యమంత్రి గారి



దృష్టికి మంత్రి అనగాని సత్యప్రసాద్ గారు మరియు నేను తీసుకెళ్లి చెప్పడం జరిగిందన్నారు.వారు వెంటనే ఇరిగేషన్ శాఖ మంత్రి కి తెలియజేసి శాంక్షన్ ఇప్పించి నిధులు విడుదల చేశారన్నారు. అలాగే ఫైనాన్స్ మినిస్టర్ గారికి ప్రత్యేకముగా ధన్యవాదాలు తెలియచేసు కుంటున్నానన్నారు.దాదాపు పది కోట్ల రూపాయలు ఈ నిర్మాణానికి ఖర్చవుతుందని,ఇది పూర్వవక పోతే ఖరీఫ్ సమయానికి రైతులు ఎంత ఇబ్బంది పడతారో అని వారికి తెలియజేసినప్పుడు వారు వెంటనే నిధులు విడుదల చేసి రైతాంగం పట్ల ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో అనేది ఈ నిధులు విడుదల తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఇరిగేషన్ మరియు డ్రైనేజీ అధికారులు కూడా వెంటనే తక్షణ చర్యలు తీసుకొని పనులు మొదలు పెట్టినందుకు వారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని,అలాగే ఇప్పుడు ఉన్న పంటకి ఎటువంటి నష్టం జరగకుండా మళ్లీ సీజన్ మొదలయ్యే లోపల ఈ పనులు మొత్తం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు తెలియజేస్తున్నానన్నారు.మొట్టమొదటి నుంచి ఈ పనులను మానిటర్ చేసినటువంటి అనగాని శివప్రసాద్ కు కూడా ధన్య వాదాలు తెలియజేస్తున్నా నన్నారు. ఈకార్యక్రమంలో పశ్చిమ డెల్టా చైర్మన్,డీసీలు, సాగునీటి సంఘం చైర్మన్లు,సభ్యులు, ఇరిగేషన్ మరియు డ్రైనేజీ అధికారులు, భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం: కలెక్టర్

బాపట్ల మేజర్ న్యూస్: బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా మార్గదర్శిలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 అమలు తీరుపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. నిరుపేదలకు జీవనోపాధి కల్పించడం, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రణాళికతో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 62,291 బంగారు కుటుంబాలు ఉన్నాయన్నారు. ఆ కుటుంబాలన్నీ పేదరికం నుంచి బయటకు రావడానికి చేయూతనందించాలన్నారు. పి4 విధి విధానాలు అమలు కొరకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమిస్తామన్నారు. ఆర్థిక, సామాజిక రంగాలలో పేద కుటుంబాలు ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమన్నారు. ఒక్కొక్క మండలంలో



సుమారు 500 బంగారు కుటుంబాలు ఉండగా, ఆ కుటుంబాల్లోని యువతకు నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలను ఇప్పటికే ఎంపిక చేసుకున్న మార్గదర్శిలకు ఎలా ఆ కుటుంబాలకు సహకరించాలో అవగాహన కల్పించాలన్నారు. ఎలా ఎంపిక చేసుకోవాలి, ఎలా సహకరించాలి అనే అంశాలపై మార్గదర్శి కుటుంబాల వారికి అవగాహన కల్పించాలన్నారు. వీటిపై గ్రామస్థాయి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులకు ఓరియంటేషన్ నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పక్కదారి పడితే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ ముగిసిన తక్షణమే మిగిలిన నగదును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. సంతమాగులూరు మండలంలో రూ.6.41 లక్షలు పింఛన్ నగదు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. అలాగే బాపట్ల, బల్లికురవ, మార్టూరు, వేటపాలెం, నిజాంపట్నం మండలాలలోను నగదు పక్కదారి పడితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణమే బాధ్యులను సస్పెండ్ చేయాలని, వారిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదుతో చార్జ్ షీట్ పంపాలని తెలిపారు. తక్షణమే సంబంధిత మండలాల నుంచి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఒ కె శ్రీనివాసరావు, డి ఆర్ డి ఎ్ ఫ్ ఎస్ డి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎండిఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన ప్రభుత్వపాఠశాల విద్యా కిరణాలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మొదటి స్థానం కలుజువ్వల పాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని ముత్తూరి ఆశ్లేష 589 మార్కులు రెండవ స్థానం చెన్నారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గోగిరెడ్డి వెంకట నీలా 585 మార్కులు, మూడవ స్థానం చెన్నారెడ్డి పల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని కొట్టం శశి ప్రియ 577 మార్కులు, తర్లుపాడు మండలం మొత్తం 396 మంది 10వతరగతి పరీక్ష రాయగ 326 మంది ఉత్తీర్ణత సాధించగా 70 మంది తప్పినారు 82.32%, 100% ఉత్తీర్ణత నాగేళ్లముడుపు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 10 మందికి 10 మంది పాస్ 97% ఉత్తీర్ణత కస్తూరిబా పాఠశాల కలుజువ్వల పాడు పాఠశాల పోతల పాడు జిల్లాపరిషత్ పాఠశాల 95% ఉత్తీర్ణత48 మందికి 46 మంది పాస్500 మార్కులు పైగా 11 మందికి వచ్చాయి. తర్లుపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ ఫస్ట్ 576మాదాల సురేష్ మొత్తం 77 మందికి 58 ఉత్తీర్ణత సాధించగా 19 మంది తప్పినారు 75.3శాతం 500 పైగా 9 మందికి వచ్చాయి. తర్లుపాడు లూతరన్ పాఠశాల 15 మందికి 12 మంది ఉత్తీర్ణత 80శాతం పాఠశాల మొదటి స్థానం 521మార్కులు చెన్నారెడ్డి పల్లి జిల్లాపరిషత్ పాఠశాల 27 మందికి 22మంది ఉత్తీర్ణత అవ్వగ 81% 500 మార్కులు పైగా 8 మందికి వచ్చాయి. తుమ్మలచెరువు జిల్లాపరిషత్ పాఠశాల 59 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించగా 19 మంది తప్పినారు 67శాతం 539 స్కూల్ ఫస్ట్, మిర్జపేట జిల్లాపరిషత్ పాఠశాల 37 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించగా 78శాతం స్కూల్ ఫస్ట్ 565 మార్కులు రాజారావు ప్రవళిక, తాదివారిపల్లి జిల్లాపరిషత్ పాఠశాల 26 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించగా 84శాతం స్కూల్ ఫస్ట్ 549 మార్కులు తర్లుపాడు మండలం మొదటి ర్యాంక్ 589 మార్కులు ముత్తూరి ఆశ్లేష కలుజువ్వలపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.





# రేపల్లె మండలంలో 74.16 శాతం విద్యార్థుల ఉత్తీర్ణత

రేపల్లె, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రేపల్లె మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 74.16% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు రేపల్లె మండల విద్యాశాఖ అధికారి ఇన్చార్జి బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కె సురేష్ తెలిపారు. ప్రభుత్వ హైస్కూల్ నందు 43 . 48 శాతం, జడ్పీ హైస్కూల్ పి రాట్లంక నూటికి నూరు శాతం ఉత్తీర్ణత, జడ్పీ హైస్కూల్ బొబ్బర్లంక 95. 24% ఉత్తీర్ణత, జడ్పీ హైస్కూల్ పేటేరు. 68.5 శాతం, షిరిడి సాయి హై స్కూల్ 53. 57%, జడ్పీ హైస్కూల్ నల్లూరి పాలెం 87.



88%, జడ్పీ హైస్కూల్ వడ్డీ వారి పాలెం 94 శాతం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల లంకె వాని దిబ్బ 90. 91 శాతం, మున్సిపల్ హై స్కూల్ రేపల్లె 68. 09 శాతం, బాలయోగి బాలికల గురుకుల హైస్కూల్88. 64%,ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల నందు 53. 85%, ఆంధ్ర రత్న మున్సిపల్ హై స్కూల్ నందు 33. 33% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు.నూటికి నూరు శాతం సాధించిన పాఠశాల ఉపాధ్యాయులను, హెచ్ఎం లను విద్యాశాఖ అధికారి సురేష్ అభినందించారు. ఈనెల 24 నుండి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు –

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి కే సురేష్ తెలిపారు. జూన్ 12వ తేదీ పాఠశాలలన్ని తిరిగి ప్రారంభ అవుతాయని ఆయన తెలిపారు . వేసవి సెలవులలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తరగతులు,ట్యూషన్లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కే సురేష్ హెచ్చరించారు.

# టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం




### ఉత్తమ విద్యార్థులకు డిప్యూటీ డిఈవో అభినందనలు

అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణం లోని బంగ్లరోడ్ నందుగల శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మండలం లోని తిమ్మాయపాలెంకు చెందిన గండు రాము 600కి 597 మార్కులు సాధించి అద్దంకి మండలం ప్రథమ స్థానంలో నిలచి తన ప్రతిభను కనబరిచారు. అదే విధంగా 590కి పైగా 11 మంది విద్యార్థులు, 550కి పైగా 69 మంది విద్యార్థులు, 500కి పైగా 92 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె.రవీంద్రబాబు,ఏజీయం అంజయ్య, ఆర్ఐ అనీల్‌కుమార్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, వైస్‌ప్రిన్సిపాల్ అంజూమ్ సిబ్యాచ్ ఇంచార్జ్ గిరి బాబు, డీన్ కోటయ్య, ఏ.ఓ నారా యణస్వామి, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులకు వారి శుభాభినందనలు. తెలిపి వారి ఆశీర్వాదాలను అందిం చారు. శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను చీరాల డిప్యూటీ డిఇఓ గంగాధర్ రావు అభినందనలు తెలిపారు.

# ఉప్పలపాడు పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళ వారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులుగా వచ్చిన మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, పియంసి కమిటీ ప్రతినిధులు ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజారంతుల్లా, పియంసి చైర్మన్ మౌలాలిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యావసతులు కల్పించి విద్యాభి వృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి మంచి ఫలితాలు సాధించేలా ప్రత్యేక కృషిచేస్తున్నట్లు విద్యార్థులు మంచి ప్రతిభ కనవరచి రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. అనంతరం విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమ తులు అందజేసి తదుపరి వార్షికోత్సవం వేడుకలకు వచ్చిన ప్రముఖులను గ్రామానికి చెందిన మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి,యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, పియంసి ప్రతినిధులు ఘనంగా సత్క రించి మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మండలానికి చెందిన ప్రముఖులు, నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చెర్లోపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కామనబోయిన రమణయ్య కుమారుడు వివాహ వేడుకల సందర్భంగా బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని పెండ్లికుమారుని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి వెంట మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి, పలువురు మండల టిడిపి నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జడ్పీ స్కూలులో 97 శాతం ఉత్తీర్ణత



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బుధవారం పదో తరగతి పరీక్షలు రిజల్ట్ రాగా స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 110మంది విద్యా ర్థులు పరీక్షలు రాయగా 107 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణశాతం 97శాతం పాస్ అయినట్లు ప్రధాన ఉపాధ్యాయులు రాఘవాచారి తెలిపారు. ఈ పాఠశాలలో ఉత్తీర్ణుల వారిలో 600కు 587 మార్కులు సాధించిన ప్రథమ స్థానం పొందగా ద్వితీయ స్థానంలో బత్తుల అలేఖ్య 600కు 576 సాధించి మరో విద్యార్థిని శరణ్య 576 సాధించాడు. మూడో స్థానంలో కే.అను 600కు 574, బిందు ప్రియ 574 సాధించినట్లు ఆయన తెలిపారు.



## చిన్నకండ్లేరుకు ప్రభుత్వం సహకరించాలి

### – పోస్టుకార్డు ఉద్యమంలో రైతులు

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లల చెరువు చిన్న కండ్లేరుకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేపట్టాలని, వెలిగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి కార్యదర్శి గురునాథం పోస్ట్ కార్డు ఉద్యమం పుల్లల చెరువు మండలం వెంకరెడ్డిరెడ్డీపల్లె గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువు. తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, త్రాగునీరు కోసం కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, మరియు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకాశం జిల్లాలో పుల్లల చెరువులో, ఇటు తాగు,సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ప్రాజెక్టు నుంచి వస్తున్న టి5 ఛానల్ యర్రగొండపాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ లోకేష్ చొరవతో అధికారులు మండలంలో సర్వే జరపి నివే దికను ప్రభుత్వానికి సమర్పించారని ఆయన అన్నారు. ఆ నివేదిక ప్రకారం పుల్లల చెరువు మండలంలో ఉన్న చిన్న కండ్లేరుకు పూర్తి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజక వర్గ రైతు సంఘం అధ్యక్షులు కొర్లకుంట జానకి రఘు,గోపవరపు వెంకట గురునాథం, కుందూరు కోటిరెడ్డి, అన్నపురెడ్డి శివరెడ్డి, అన్నపురెడ్డి రామిరెడ్డి, తుపాకుల యాదయ్య, అన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, ఉడుముల రమణారెడ్డి, కుందూరు సుబ్బారెడ్డి అన్నపూర్ అన్నపురెడ్డి ఎల్లారెడ్డి, గుంటూరు సత్యనారాయణ చారి, అన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సప్తసాని,సైదయ్య, వెలుగొండ ప్రాజెక్టు తీగలేరు సాధన సమితి సభ్యులు గ్రామ ప్రజలు రైతులు పోస్ట్ కార్డు ఉద్యమంలో పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో గుంటూరు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: 10వ తరగతి ఫలితాల్లో నగరంలోని అన్న వరప్పాడులోని గుంటూరు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితాలతో సత్తాను చాటారు. గగన శ్రీ 597, వసంత సిరి 593, కె. మనస్విని 591 అత్యధిక మార్కులు సాధించారు. 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులసంఖ్య 50మంది. ఈఘనవిజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గుంటూరు ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, జోసఫ్‌రెడ్డిలు అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘన విజయానికి కృషిచేసిన ప్రిన్సిపల్ పద్మావతికి ఆర్ఐ వేణుగోపాల్‌కి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## టిడిపి సభ్యుత్వ కార్డుల పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యుత్వం కార్యకర్తలకు ధీమా వంటిదని, కార్యకర్తల భవిష్యత్తు కోసం బీమా భద్రతను అందజేస్తుందని పంగులూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు అన్నారు. మండల కేంద్రం పంగులూరులో ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్తలు అందరికీ బుధవారం టిడిపి సభ్యత్వ కార్డులను ఇంటింటికి వెళ్లి నాయకులు అందజేశారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమని , కార్యకర్తలు అందరికీ తెలుగుదేశం అండగా నిలుస్తుందని గ్రామ నాయకులు బాచిన చౌదరి బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, నాయకులు బాచిన చౌదరి బాబు, చిలుకూరి నాగేశ్వరరావు, వడ్డెంపూడి శ్రీకాంత్ , కుర్రా శివ పేర్ని వీరనారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గీతాంజలి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం




పొదిలి, మేజర్ న్యూస్: బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక గీతాంజలి హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను పి వెంగళరెడ్డి 589 మార్కులు సాధించారు. అధిక మార్కులు సాధించిన పి వెంగళరెడ్డిని గీతాంజలి హై స్కూల్ చైర్పర్సన్ కే భాగ్యలక్ష్మి, డైరెక్టర్స్ కే ప్రజ్వల, కే దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ ప్రశాంతి, వైస్ ప్రిన్సిపల్ బిందు, ఉపాధ్యాయులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కుందుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తోట జయలక్ష్మి 582 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా ద్వితీయ స్థానాన్ని 5 81 మార్కులతో మక్కిన వారి పాలెం జడ్పీ స్కూల్ తృతీయ స్థానాన్ని చవిటి పాలెం జడ్పీ స్కూల్ 5 79 మార్కులు సాధించినట్లు ఎంఈఓ వి కోటేశ్వరరావు తెలిపారు

## మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన ఖుషి, కరిష్మా



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల గిద్దలూరు విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో గిద్దలూరుకు చెందిన ఖుషి 593, కోవెలకుంట్ల కరిష్మా 591 మార్కులతో గిద్దలూరు మండలంలో టాపర్లుగా నిలబడ్డారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పోలా నాగభూషణ్ రెడ్డి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల కంటే అత్యున్నత స్థాయిలో విద్యార్థులు రాణించడం పట్ల వారిని ప్రత్యేకంగా దుశ్శాలువా మొమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే గవర్నమెంట్ పాఠశాలల విద్యార్థులు మండలంలో టాపర్లుగా నిలబడటం ఎంతో సంతోషాన్ని, ఆనందాన్ని కలిగించిందన్నారు. అలాగే విద్యార్థుల కొరకు నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

## సత్తా చాటిన 'సూర్య' విద్యా నికేతన్




గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయితీ స్థానిక సూర్య విద్యా నికేతన్ పాఠశాల నేడు ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో మరోమారు ప్రభంజనం సృష్టించింది. యం.లక్ష్మి లహరి 593 మార్కులతో మొదటి స్థానాన్ని, పి.లారా రోజ్ 592, ఎం.హాసిని 592 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, కె.రామ్‌చరన్ 590 మార్కులతో తృతీయ స్థానాన్ని సంపాదించి మాకెవ్వరు లేరు సాటి అని 'సూర్య' విద్యార్దులు మరొకసారి నిరూపించారు. పరీక్షకు హాజరైన 140 విద్యార్దులకు గాను 138 విద్యార్దులు ఫస్ట్ క్లాస్,ఒక విద్యార్థి ద్వితీయ స్తాన్నని సాధించారు. 590 మార్కులకు పైగా 4గురు 580 పైగా 22మంది550 పైగా 71మంది,500 పైగా 121 మంది ఫలితాలను సాధించారు. పాఠశాలలో విద్యతో పాటు ఉత్తమ క్రమశిక్షణతో పాటు సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా ప్రతి విద్యార్ధిని తయారు చెయ్యడమే సూర్య విద్యా నికేతన్ పాఠశాల నినాదం. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్దులను పాఠశాల కరస్పాండెంట్ డి.బ్రహ్మానందరెడ్డి,పాఠశాల డైరెక్టర్ డి.పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాద్యాయులు అభినందించారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపిడివో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని పందువ, కంద్రిక గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగడానికి వీలు లేదని మస్టర్లలో ఎటువంటి అవినీతి జరగకూడదని ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. అనంతరం పంచాయతీలో నిర్మిస్తున్న నీటి తొట్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని రామగోపాలపురం, గుడిపాటిపల్లి, ఇమ్మడి చెరువు సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠాశాలల్లో టాపర్ లావణ్య



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లోని 7 ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాయగా ఉత్తీర్ణతలో పేరలి జిల్లా పరిషత్ హైస్కూల్ లో విద్యార్థిని జి.లావణ్య 577 మార్కిలు సాధించి మండల టాపర్ గా నిలిచింది. మొత్తం 58 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు.బాలురు 24 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలికలు 64 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రభుత్వ పాఠశాలలో టాపర్ గా నిలిచిన లావణ్యను ప్రదానోపాధ్యాయరాలు అపర్ణ,ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసరాజు,తిరుపతిరావు, గణపతిరెడ్డి, మణిక్యమ్మ,బాలజీరావు, కుమార్ రాజా ,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల హవా



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం విద్యార్థులు 584, పాసైన విద్యార్థులు 503, పాస్ అయిన విద్యార్థుల పర్సెంటేజ్ 90శాతమని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ బషీర్ అత్యధిక మార్కులు 588 సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించాడు.

**జడ్పీహెచ్ఎస్ పెద్ద బొమ్మలాపురంలో...**

జడ్పీహెచ్ఎస్ పెద్ద బొమ్మలాపురంలో మొత్తం విద్యార్థులు 37, పాస్ అయిన విద్యార్థులు 29 మంది, 78శాతమని, స్కూల్ ఫస్ట్ కావేరి- 523, స్కూల్ సెకండ్ అక్షయ కుమారి-496, స్కూల్ థర్డ్ చంద్రకళ- 486 మార్కులు సాధించారన్నారు.

**గవర్నమెంట్ హై స్కూల్ ...**

గవర్నమెంట్ హైస్కూల్ దోర్నాల మొత్తం విద్యార్థులు 190 మంది, పాస్ అయిన విద్యార్థులు 157 మంది, 83శాతమని, స్కూల్ ఫస్ట్ బషీర్-588, స్కూల్ సెకండ్ మాజ్-576, స్కూల్ థర్డ్ చాందిని-574, అస్మత్-574 మార్కులు సాధించారన్నారు.

**కెజిబివి దోర్నాలలో...**

కెజిబివి దోర్నాలలో మొత్తం విద్యార్థులు 32 మంది, పాస్ అయిన విద్యార్థులు 31మంది, 97శాతం, స్కూల్ ఫస్ట్ ఉమామహేశ్వరి-554, స్కూల్ సెకండ్ విష్ణుప్రియ-530, స్కూల్ థర్డ్ సరిత-525 మార్కులు సాధించారన్నారు.

**ఎపిటిడబ్ల్యుఆర్ఎస్ బాలికల పాఠశాల దోర్నాలలో..**

ఎపిటిడబ్ల్యుఆర్ఎస్ బాలికల పాఠశాల దోర్నాల మొత్తం విద్యార్థులు 38 మంది, పాస్ అయిన విద్యార్థులు 24 మంది 63శాతం, స్కూల్ ఫస్ట్ గౌరీ బాయి-504, స్కూల్ సెకండ్ ఎస్తేరు రాణి బాయ్-503, స్కూల్ థర్డ్ తేజ శ్రీ బాయి -491 మార్కులు సాధించారన్నారు.

**ఎపిటిడబ్ల్యుఆర్ఎస్ బాలుర పాఠశాల దోర్నాలలో...**

ఎపిటిడబ్ల్యుఆర్ఎస్ బాలుర పాఠశాల దోర్నాల మొత్తం విద్యార్థులు 35 మంది, పాస్ అయిన విద్యార్థులు 31 మంది 89శాతం, స్కూల్ ఫస్ట్ రామ్ చరణ్ నాయక్ -569 మార్కులు, స్కూల్ సెకండ్ తిరుపతి నాయక్-563, స్కూల్ థర్డ్ ధర్మానాయక్ - 555 మార్కులు సాధించారన్నారు.

**జడ్పిహెచ్‌యస్ ఎగువ చెర్లోపల్లిలో...**

జడ్పిహెచ్‌యస్ ఎగువ చెర్లోపలిలో మొత్తం విద్యార్థులు 17 మంది, పాస్ అయిన విద్యార్థులు 11 మంది, 65శాతమని, స్కూల్ ఫస్ట్ భవ్య శ్రీ-562, స్కూల్ సెకండ్ నాగేశ్వరి-490, స్కూల్ థర్డ్ స్వప్న-458 మార్కులు సాధించారన్నారు.

**జడ్పిహెచ్‌యస్ రామచంద్ర కోటలో...**

జడ్పిహెచ్‌యస్ రామచంద్ర కోటలో మొత్తం విద్యార్థులు 59మంది, పాస్ అయిన విద్యార్థులు 53 మంది, 90శాతమని, స్కూల్ ఫస్ట్ పెద్దకాశమ్మ-572, స్కూల్ సెకండ్ రుక్సనా-571, స్కూల్ థర్డ్ .శ్రావణి-569 మార్కులు సాధించార న్నారు.

**ఎపి మోడల్ స్కూల్ మల్లికార్జునపురంలో...**

ఎపి మోడల్ స్కూల్ మల్లికార్జునపురంలో మొత్తం విద్యార్థులు 76, పాస్ అయిన విద్యార్థులు 71, 93శాతమని, స్కూల్ ఫస్ట్ భార్గవి-572, స్కూల్ సెకండ్ దేవదాస్-553, స్కూల్ థర్డ్ నందకిషోర్-551 మార్కులు సాధించారన్నారు.

**ప్రభుత్వ ఎఎస్‌హెచ్ఎస్ చింతల ఆర్ఎఫ్‌లో....**

ప్రభుత్వ ఎఎస్‌హెచ్ఎస్ చింతల ఆర్ఎఫ్‌లో మొత్తం విద్యార్థులు 9, పాస్ అయిన విద్యార్థులు 6 మంది 67శాతమని, స్కూల్ ఫస్ట్ చిన్నబయన్న -386, స్కూల్ సెకండ్ హనుమయ్య -383, స్కూల్ థర్డ్ లక్ష్మి -375 మార్కులు సాధించారన్నారు.

**రవీంద్ర హైస్కూల్ దోర్నాలలో...**

రవీంద్ర హైస్కూల్ దోర్నాలలో మొత్తం విద్యార్థులు 60 మంది, పాస్ అయిన విద్యార్థులు 59 మంది, 98శాతమని, స్కూల్ ఫస్ట్ సంజయ్-583, స్కూల్ సెకండ్ త్రివేణి-582, స్కూల్ థర్డ్ వైష్ణవి-581 మార్కులు సాధించారన్నారు.

**ఇండియన్ హైస్కూల్ దోర్నాలలో...**

ఇండియన్ హైస్కూల్ దోర్నాల మొత్తం విద్యార్థులు 31 మంది, పాస్ అయిన విద్యార్థులు 31 మంది, 100శాతమని, స్కూల్ ఫస్ట్ శివఇందు-577, స్కూల్ సెకండ్ ఇర్ఫాన్-566, స్కూల్ థర్డ్ ఆఫ్రీన్-562 మార్కులను సాధించారన్నారు.

## మే డే కార్మికుల దినోత్సవం జయప్రదం చేయండి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: 8 గంటల పని దినాల కోసం 1886కు ముందు అమెరికా నగరంలోని చికాగో హే మార్కెట్ సెంటర్లోసాగిన ఉద్యమం కార్మికులు చేసిన పోరాటాలన్నింటిలో ప్రధానమైందని, కొన్ని సంవత్సరాల పాటు చేసిన పోరాటాలను నడిపిన చికాగో కార్మిక ఉద్యమ నాయకత్వం నుంచి హే మార్కెట్ నాయకులు పుట్టుకు వచ్చారని ఆమె బుధవారం వెలిగల్ల అంగనవాడి సమావేశంలో అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మార్చి 18న నూడిల్లిల్లో జరిగిన కార్మికుల జాతీయ సదస్సు కార్మిక వర్గ ఐక్య ఉద్యమం మరింత విస్తృత సమరసిల ప్రతిఘటన 2025 మే 20న దేశ వ్యాప్తసార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా కార్మిక సంఘాల ఐక్యవేదిక 17 డిమాండ్లతో కూడిన చార్టర్ ఆఫ్ డిమాండ్లను పరిష్కరించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సదస్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుమే 20న జరిగే సార్వత్రిక సమ్మెను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య , అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొనడం జరిగినది.

## సెమిస్టర్ ఫలితాల్లో వైష్ణవి విద్యార్థుల ప్రభంజనం



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో వైష్ణవి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. యెండ్లూరి రజిత ఒకేషనల్ అగ్రికల్చర్ లో 400 మార్కులకు 319 మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయిలో 3వ ర్యాంకు సాధించింది.బిఎస్సీ కంప్యూటర్స్ లో తుపాకుల కృష్ణవేణి 400 మార్కులకు 375 మార్కులు ,బీకామ్ కంప్యూటర్స్ లో కామిరెడ్డి కళ్యాణి 400 కు 343 మార్కులు, బిసిఏలో ఇండ్లా నందిని గోపాల్ 400కు 333,బిఎస్సీ హానర్స్ జువాలజీలో మాసిపోగు ప్రిన్సిస్ డైమండ్ 400కు 359 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వైష్ణవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు అభినందించారు.

## సర్పంచ్ కుమార్తెకు పదిలో 589 మార్కులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఏట్రవారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి శ్రీనివాసరెడ్డిల కుమార్తె నవ్యశ్రీ బాపట్ల శ్రీ చైతన్యలో చదివి 10 తరగతి పరీక్ష ఫలితాలలో 589 మార్కులు సాధించారు. మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, యాజలి మాజీ ఎంపీటీసీ మద్దాల ముసలయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థిని నవ్యశ్రీని తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.



## సర్కార్ బడిలో మెరిసిన ఆణిముత్యాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తాజాగా విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నిజాంపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీలు అద్భుతంగా రాణించారు. ఆ పాఠశాలలో 88 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 76 మంది పాసయ్యారు. 86% పాస్ పర్సంటేజ్ సాధించడం గర్వకారణం మొదటి ర్యాంక్ సాధించిన దొంతిబోయిన వెంకట నన్నోరమ్మ 600కు గాను 585 మార్కులు రాగా రెండవ ర్యాంక్ మన్యం భాగ్యశ్రీ రేఖ కు 581 మార్కులు వచ్చాయి మూడవ ర్యాంకులో కొలగాని సాయి శ్రీజా 573 మార్కులు సాధించిరు. సత్తా చాటిన విద్యార్థినీలపై సర్వత్ర ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ఎంఈఓ లు శోభ చంద్, శేషుగోపాలం, ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ఫైబర్ బోట్ అసోసియేషయన్ యూనియన్ అధ్యక్షుడు నాయుడు గోపి మరియు నాయకులు, గ్రామ ప్రజలు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు ప్రతిభను ఘనపరిచిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.


## వాసవి వృద్ధాశ్రమంలో అన్నదానం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవీ వృద్ధాశ్రమంలోని వృద్దులకు బుధవారం సీ.ఎస్.పురం మండలం బొంతవారిపల్లి గ్రామానికి చెందిన దుగ్గా రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సంధర్భంగా ఆయన సతీమణి దుగ్గా సరళారెడ్డి అన్నదానం నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరి వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో జీవించాలని ప్రార్థించారు.

# పది ఫలితాల్లో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్చి 2025లో పదవతరగతి పరీక్ష ఫలితాలలో శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రభంజనం. మార్చి నెలలో జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుండి 254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందు 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 87 శాతంతో అగ్రస్థానంలో నిలిచారు. చెప్పల్లి శ్రీ హర్షసాయి 582 మార్కులతో మొదటి స్థానాన్ని, కోట్ల వెంకట శివారెడ్డి 568 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, షేక్ ఖాసింవలి 564 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. మొత్తంగా 49మంది విద్యార్థులు 500 పైగా



మార్కులు సాధించి విజయదుందభి మోగించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను సిబ్బందిని పలువురు అభినందించారు. మొదటి స్థానంలో నిలిచిన చప్పల్లి శ్రీహర్షసాయిని వారి తండ్రి పాఠశాల మేనేజిమెంట్ కమిటీ సభ్యులు చప్పల్లి నారాయణ ను పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకం. విశ్వాసం.. విశ్వసనీయత పెంపొందిం చేందుకు ఈ ఫలితాలు ఉపయుక్తంగా ఉంటాయని తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను చేర్పించి వారి బంగారు జీవితానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.. ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను తల్లి దండ్రులు, సిబ్బందిని అభినందించారు.

## పాఠశాలకు పందిటి హరీష్ గేటు వితరణ



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలసుబ్బయ్య నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రూ.15వేలు విలువ కలిగిన గేటును వాణిజ్య విభాగం కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్య క్షులు పందిటి హరీష్ బహూకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కరుణ కుమారి పాఠశాలకు మెరుగైన వసతులు ఏర్పాటుకు పందిటి హరీష్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. బుధవారం పాఠశాలలో గేటు ఏర్పాటు చేయడం పట్ల పందిటి హరీష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చెన్నంశెట్టి పద్మావతి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి నఫిజా తస్కిన్



పొదిలి, మేజర్‌న్యూస్: బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ నఫీజా తస్కిన్ సత్తా చాటింది. షేక్ యద్దాని కుమార్తె షేక్ నఫీ జా తస్కిన్ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 552 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి 552 మార్కులు సాధించిన షేక్ నఫీజ తస్కిన్ ను స్థానిక శ్రీ వీరిశెట్టి జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ముద్దుల శ్రీనివాసులు , డైరెక్టర్ వి కృష్ణంరాజు, ప్రిన్సిపల్ ఎస్ నరసింహారావు, కళాశాల అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాలలో భార్గవి మొదటి స్థానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పుట్టా భార్గవి పది పరీక్ష ఫలితాలలో 595 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థినీ విద్యార్థులు విజయం సాధించారు.



మండలంలోని తూర్పునాయుడుపాలెం, ఎం.నిడమనూరు, కారుమంచి, మర్లపాడు గ్రామాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించి గత సంవత్సరం కంటే మెరుగైన రికార్డులను నెలకొల్పారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో 75 శాతం ఉత్తీర్ణత

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ, మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, గురుకుల పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. 553 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 414 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 139మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, దీంతో 75% ఉత్తీర్ణత శాతం సాధించారు. దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 44 మంది విద్యార్థులు పాస్ అయ్యారని 22 మంది ఫెయిల్ అయ్యారని, 67 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆర్ ఎల్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 20మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 14 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 59శాతం ఉత్తీర్ణత, గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 26 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా, 15 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 11మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 58శాతం ఉత్తీర్ణత, చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 114 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 67 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 47 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 59 శాతం ఉత్తీర్ణత, బాలికల గురుకుల పాఠశాలలో 83 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా, 82 మంది పాస్ అయ్యారని, ఒకరు మాత్రమే ఫెయిల్ అయ్యారని, 99 శాతం ఉత్తీర్ణత, గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో 17 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 14 మంది పాస్ అయ్యారని, ముగ్గురు ఫెయిల్ అయ్యారని, 82 శాతం ఉత్తీర్ణత, చీమకుర్తి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 33 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయుగ 24 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 9 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 73శాతం ఉత్తీర్ణత, పి నాయుడు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 28 మంది విద్యార్థులు పరీక్షలకు వ్రాయగా, 20 మంది విద్యార్థులు పాసయ్యారని, 8 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 71 శాతం ఉత్తీర్ణత, బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 62 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా, 45 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 17 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 72 శాతం ఉత్తీర్ణత, పల్లమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయుగ, 63 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, 6మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, 91 శాతం ఉత్తీర్ణత, గాడిపత్రి వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 21 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయుగ, 20 మంది విద్యార్థులు పాస్ అయ్యారని, ఒక విద్యార్థి ఫెయిల్ అయ్యారని, 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## పది ఫలితాలలో శ్రీ చైతన్య హైస్కూల్ విజయ దుందుభి

టంగుటూరు, మేజర్ న్యూస్: టంగుటూరులోని శ్రీ చైతన్య హైస్కూల్‌కు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితా లలో విజయ దుందుభి



మోగించారు. బాపతు ప్రీతి 592 మార్కులు సాధించగా, వివిఎస్ఎల్ భవాని 591 మార్కులు, బిల్లా అనూష్ 589 మార్కులు సాధించారు. బడుగు రమ్యలు మొదటి, రెండవ మూడవ స్థానాలను కైవసం చేసుకున్నది. 46 మంది విద్యార్థులు 500 పొందుకున్నారు. 540 పైగా మార్కులు 30% మంది సాధించినారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ వివి రమణ మాట్లాడుతూ శ్రీ చైతన్య హై స్కూల్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పది పరీక్షలలో విజయకేతనం ఎగరవేయడం సంతోషంగా ఉందన్నారు. వరుస విజయాలతో తమ హైస్కూల్‌కు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థుల విజయానికి కారకులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్యస్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు ఎన్.వెంకాయమ్మ, డైరెక్టర్ వివి రాజసింహ పదవ తరగతి పరీక్షలలో విజేతులైన విద్యార్థినీ, విద్యార్థులకు పేరుపేరునా ప్రత్యేక అభివందనాలు తెలిపారు.



## పది ఫలితాల్లో ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

పొదిలి, మేజర్‌న్యూస్: 2024బి25 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆక్ఫుర్డ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. బుధవారం వెలబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక ఆక్స్ ఫర్డ్ పాఠశాలకు చెందిన కె రేవతి 587, కె హర్షిని. 586, ఎం ఉమాదేవి585,ఎం వినయ్ కుమార్ 582 మార్కులతో తిరుగులేని విజయబేరి మోగించారు.ఈ విజయానికి కారణమైన ఆక్స్ ఫర్డ్ యాజమాన్యం మరియు అధ్యాపక బృందానికి తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులను ఆక్స్ ఫర్డ్ పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ డాక్టర్ కె. భాగ్యలక్ష్మి , డైరెక్టర్ ఎ. అంజి రెడ్డి,పాఠశాల ప్రిన్సిపల్ నవనీత్, అధ్యాపక బృందం విద్యార్థులును మరియు వారి తల్లిదండ్రులును అభినందించి స్వీట్లు తినిపించారు. రానున్న రోజుల్లో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## టెన్త్ ఫలితాల్లో టౌన్ టాపర్‌గా నిలిచిన మాంటిస్సోరి విద్యార్థి రామ్ చరణ్

అభినందించిన ఎంఈఓ



పొదిలి, మేజర్‌న్యూస్: 2024-25 వ సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి టౌన్ టాప్ గా నిలిచిన పులిగొర్ల రామ్‌చరణ్, మాంటిస్సోరి కరస్పాండెంట్ శ్రీనివాసులు బుధవారం మండల విద్యాశాఖ అధికారులు మావిళ్ళపల్లి శ్రీనివాసరెడ్డి ,పి నాగలక్ష్మి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ కరీమున్ బేబీ లను కలిసి బొకేలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు టౌన్ టాపర్‌గా నిలిచిన రామ్‌చరణ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టెన్త్ పరీక్షల్లో ఆల్ఫా హైస్కూల్ విద్యార్థి మన్సూర్ ప్రతిభ



పొదిలి, మేజర్‌న్యూస్: బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక ఆల్ఫా హై స్కూల్ విద్యార్థి మన్సూర్ ప్రతిభ కనబరిచారు. షేక్ మహబూబ్ బాషా రబ్బానీల కుమారుడు మన్సూర్ పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 546 మార్కులు సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో 546మార్కులు సాధించిన మన్సూర్ ను పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మంగాపురం కాసిం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్‌ఎన్ నారాయణరెడ్డి


పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి నగర పంచాయతీ నూతన కమిషనర్ గా కేఎల్‌ఎన్ నారాయణరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇప్పటివరకు నగర పంచాయతీ కమిషనర్ గా పనిచేసిన పి శ్రీనివాసులు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కర్నూల్ నుండి కే ఎల్ ఎన్ నారాయణరెడ్డి నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. నూతన నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కే ఎల్ ఎన్ నారాయణరెడ్డిని నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అవిశ్వాసం కోరుతూ కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని చీరాల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళికు బుధవారం కౌన్సిలర్లు అందరూ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అయితే మున్సిపల్ పాలకవర్గంలో మొత్తం 33 మంది కౌన్సిలర్లు ఉండగా వీరిలో 22 మంది అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు అందజేసిన వినతి పత్రంలో సంతకాలు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 17 మంది కౌన్సిలర్లు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలసి సంతకాలు చేసిన పత్రాన్ని ఆయనకు అందజేశారు. అయితే అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు సరిపడా ఉన్నారని కావున తేదీని ఖరారు చేయాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ తరుణంలో ఆమంచి వర్గంలోని కౌన్సిలర్లు అందరూ టిడిపికి మద్దతునిచ్చారు. అదే విధంగా వైసీపీ కౌన్సిలర్లలో పలువురు టిడిపి కి మద్దత్తు తెలిపారు. దింతో మన కొంతకాలంగా అవిశ్వాసం ఏర్పాటులో జరుగుతున్న ఉత్కంఠకు ఐదు రోజులలో సుమారు 22 మందితో చైర్మన్ పై అవిశ్వాసానికి తెర పడనుంది.

## గంటా వారి పెండ్లి వేడుకలో ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలోని హనుమంతుని పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గంట పెద్ది రెడ్డి కుమార్తె యక్కంటి శ్రీనివాసులురెడ్డి. కుమారుడు నారాయణరెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కనిగిరి శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య కత్తి తిరుపాల, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి దుర్మార్గం: షేక్ రియాజ్

## ఒంగోలులో జనసేన శ్రేణులు కొవ్వొత్తుల శాంతియువ ర్యాలీ




ఒంగోలు, మేజర్‌న్యూస్: జమ్ము కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలుతో జనసేనపార్టీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఒంగోలులో జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ బస్టాండ్ వద్ద సిగ్నల్స్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన నాయకులు కంది రవిశంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ రియాజ్ మాట్లాడుతూ మృతుల మీద జరిగిన దాడి మనం అందరం భారత్ దేశం మీద జరిగినట్టు మనం భావించాలని ముందుగా మనమందరం భారతీయులం అని, అలానే జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మూడు రోజులు సంతాప దినాలు ప్రకటించారని ఈరోజు కొవ్వొత్తుల ర్యాలీ, రేపు పార్టీ ఆఫీసులో మౌన దీక్ష , ఎల్లుండి చర్చి సెంటర్లో మానవహారం నిర్వహిస్తామని తెలిపారు. కంది రవిశంకర్ మాట్లాడుతూ ఈ దాడి భారతమాత మీద జరిగినట్టు మనం భావించాలని ముక్కుపచ్చలారని నవ దంపతులను కూడా చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, కచ్చితంగా ఎన్డీఏ ప్రభుత్వం ఈ దాడికి దీటైన సమాధానం తప్పకుండా తెలియ జేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, దండే అనిల్, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, ఉంగరాల వాసు, తోట శబరి, మాల్యాద్రి నాయుడు, రాష్ట్ర కార్యక్రమాలు కమిటీ సభ్యులు ఈదుపల్లి మణి,కార్యక్రమాల కమిటీ సభ్యులు బొందిల మధు, తిరుమలశెట్టి నాని, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శులు తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, 32వ డివిజన్ అధ్యక్షులు దండే సతీష్, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ,21వ డివిజన్ అధ్యక్షులు వాసుకి నాయుడు, 10వ డివిజన్ అధ్యక్షులు హరీష్, 49వ డివిజన్ అధ్యక్షులు సుధీర్,28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 15వ డివిజన్ ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి, జనసేన నాయకులు కాసాని వాసు, కాకుమను శివరావు, తోట శ్రీ సాయి, ఆనంద్ నాయుడు, నవీన్, నిశంకి రావు, ఏలూరి వెంకటేష్, కిరణ్ శనగల,పెళ్లూరు శివ,రాజేష్, వీర మహిళలు నక్క ప్రమీల, నాగేంద్రం, ఏడుంబాకుల అనూష, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: గణపవరం గురుకుల పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 592 మార్కులు సాధించి ప్రథమ స్థానం నిలవడం విశేషం. త్రిపురాంతకం మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ని విద్యార్థులు ఘనవిజయం సాధించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతంతో పాటు అత్యధిక మార్కులు సాధించారు. దూపాడు మహిళా గురు కుల పాఠశాలలో నూరు శాతం సాధించగా గణపవరం గురుకుల పాఠశాలలో మండలంలోనే 592 మార్కులతో బేతం వెంకటేష్ ప్రథమ స్థానం లో నిలిచాడు, పుచ్చకాయాల నవీన్ 590మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా, పులిమి హర్షవర్ధన్ 589మార్కులు సాధించిన తృతీయ స్థానంలో నిలిచారు. త్రిపురాంతకం ప్రభుత్వ పాఠశాల మరియు మేడపి వాణి రమా హై స్కూల్ విద్యార్థులు మంచి మార్కులు సాధించి నాల్గవ స్థానంలో నిలిచాయి, మండలంలోని పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 78.52శాతం పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ అభినందించారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లింలు ర్యాలీ



దర్శి, మేజర్‌న్యూస్: వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లిం లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఐదు మండలాల నుండి ముస్లిం లు సుమారు 4000 మంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య డోన్ కెమెరా బందోబస్తు మధ్య ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దర్శి పట్టణంలోని గంగవరం రోడ్డు లో ఉన్న మర్కస్ మసీదు వద్ద నుండి బయలుదేరి దర్శి మండల రెవెన్యూ కార్యాలయం వరకు సాగింది. అనంతరం డిటి దేవ ప్రసాద్‌కు ముస్లిం పెద్దలు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గడియారం స్తంభం సెంటర్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సంఘ నాయకులు షేక్ అల్లాబక్షు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్నిఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టం రావడం వలన ముస్లింలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈబాక్స్‌చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని అన్నారు. ర్యాలీలో నియోజకవర్గంలోని ముస్లింలు మహి ళలు సైతం పాల్గొనడం అభినందనీయ మన్నారు. అనంతరం ర్యాలీ గడియార స్తంభం నుండి బయలుదేరి ఈద్గా వరకు సాగింది. ముస్లిం సోదరి,సోదరులు శాంతియుత0గా నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులు చేత పట్టుకొని వక్స్ సవరన చట్టానికివ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ ఈద్గా వరకు సాగింది. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి అధిక సంఖ్య లో ముస్లిం సోదరులు మహిళలు పాల్గొన్నారు.

## వీరయ్యచౌదరి మర్డర్ కేసులో పురోగతి

### పోలీసుల అదుపులో ముగ్గురు అనుమానిత వ్యక్తులు

### దర్యాప్తును ముమ్మరం చేసిన ఒంగోలు పోలీసులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణ హత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ క్రమంలో కేసును చేధించేందుకు ప్రకాశం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ముగ్గురు అనుమానిత వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గుంటూరు జిల్లా పొన్నూరులో ముగ్గురు వ్యక్తులను ఒంగోలు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. షేక్ అమీర్, పరిటాల గోపి, అశోక్ కుమార్‌లుగా గుర్తించారు. అనుమానితులు పొన్నూరు మండలం నిడుబ్రోలు నివాసితులుగా తెలుస్తోంది. పోలీసులకు సవాల్‌గా మారిన వీరయ్య చౌదరి హత్య కేసును చేధించేందుకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలు, పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తుతో పాటు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

## వైభవంగా మారెళ్ల, కెల్లంపల్లిలో దేవత మూర్తులు విగ్రహ ప్రతిష్ట

### పోలవరంలో రామాలయం పునర్‌నిర్మాణం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ల, కెల్లంపల్లి గ్రామాలలో దేవతమూర్తులు విగ్రహప్రతిష్ట బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. పోలవరం గ్రామంలో గతంలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణం జరగగా పునర్ నిర్మాణం కోసం ఋత్వికులు పూజలు నిర్వహించారు. మారెళ్ల గ్రామంలో శ్రీ పోలేరమ్మ, గంగమ్మ, శిఖరగోపుర కలశప్రతిష్టను వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కెల్లంపల్లిలో అంకాలమ్మ, పోతురాజుస్వామిల విగ్రహప్రతిష్ట కార్యక్రమంను



అత్యంత వైభవం నిర్వహించారు. ఆయా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. మారెళ్ల లో కోలాటం మాస్టర్ పురిమెట్ల ఎల్లయ్య కోలాటం నిర్వహించారు. దేవాలయంలు వద్ద నిర్వాహకులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కల్లూరి తిరుపతయ్య

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలం లోని దాదరెడ్డిపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా కల్లూరి తిరుపతయ్య ఎంపికయ్యారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన టిడిపి ఎన్నికలలో కార్యకర్తల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా దాదిరెడ్డిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా కల్లూరి తిరుపతయ్య, తెలుగు



యువత గ్రామకమిటీఅధ్యక్షులుగా వింజం మధు బాబు, ఉపాధ్యక్షులుగా గుర్రం నాగేశ్వరరావు, కార్య దర్శిగా ధూపాటి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఉగ్రదాడిని ఖండించిన తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పెహల్గాం లో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండించారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీరాన్ని అల్లకల్లోలం చేసి తద్వారా భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయాలి అనే దురుద్దేశంతోనే ఉగ్రవాదులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదులకు గాని లేక విదేశీ శక్తులకు గానీ దమ్ము ధైర్యం ఉంటే, భారతదేశ హీరోలు అయినటువంటి సైనికులతో పోటీ పడి నిరూపించుకోవాలి తప్పితే ఇలాంటి పిరికిపందల చర్యలు చేయటం వలన ఒరిగేది ఏమి లేదు అని తెలియ జేశారు. అమాయకులైన భారతీయులను ఉగ్రదాడిలో పొట్టన బెట్టుకోవటం చాలా బాధాకరం అని చెప్పాడు. కొత్తగా పెళ్లి చేసుకొని, విహార యాత్రకు వెళ్ళిన నావల్ అధికారి వినయ్ నర్వాల్ ను సైతం హతమార్చడం క్షమించరాని నేరం అని కన్నెర్ర జేశారు. నెల్లూరు జిల్లా కావలి కి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఒంట్లో నలభై రెండు బుల్లెట్లు దిగే విధంగా నిరాయుధుల పై పాశవికంగా కాల్పులు జరపటం అత్యంత శోచనీయం అని సోకతప్త హృదయంతో తెలిపారు. ఉగ్రవాదుల మారణ కాండలో అసువులు బాసిన 26 మంది భారతీయులకు జోహార్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రతి భారతీయునీ రక్షణ బాధ్యతను తమ కర్తవ్యంగా భావించే భారతీయ సైనికులు పహాల్గాం లో 26 మందిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి పొట్టన బెట్టుకున్న ఉగ్రవాదులను మట్టు బెడతారూ అనటంలో సందేహమే లేదు అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి కృష్ణా రావు, రుక్మధర రావు లు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తెలుగు దేశం పార్టీ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యాలయాన్ని బుధవారం మధ్యాహ్నం 11 గంటలకు రి బ్బన్ కత్తిరించి,ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి అంకితభావంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. పార్టీలో వర్గ వైష మ్యాలకు తావు లేకుండా కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యాలయంలో ప్రతి కార్యకర్తలతో ఆయన పార్టీ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డొక్కు శ్రీనివాసరావులు,ఎడ్ల జయసీలరావు,కొలుసు పోతురాజు,యార్లగడ్డ పాండు రంగారావు,వంగర వీరయ్య,కుంచె వెంకటేశ్వరరావు,ఉక్కడాల ఆనంద్, వేల్పూరు వెంకటరావు ఆదిన బసవ పున్నయ్య,గాత్రం నారాయణ,సువ్వ బాబు రావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశంపార్టీ క్రియాశీల సభ్యులు బడుగు సాంబ శివరావు- విజయలక్ష్మి కుమారుడు వేణుగోపాలకృష్ణమూర్తి -రజనీల వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఎమ్మెల్యే ఆనందబాబు ఆశీర్వదించారు.



## పుస్తకాలు మన నేస్తాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: పుస్తకాలు మన ఆలోచనా పరిధిని విస్తృతం చేస్తాయి. మన జీవితాల్లో వెలుగులు నింపి, మనకు దారి చూపుతాయని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సం దర్భంగా బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. పుస్తక పఠ నం మనిషిలో మానవీయ కోణాన్ని పెంచుతు ంది. సం పూర్ణమైన జీవనాన్ని గడపడానికి దోహదప డుతుంది. పుస్త కాలు మనల్ని తెలియని లోకాలకు తీసుకువె ళ్తాయి అని వివరించారు. భావపురి పుస్తకోద్యమ సమితి, శాఖా గ్రంధా లయం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రం థాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్, సమితి అధ్యక్షు డు డాక్టర్ పిసి సాయిబాబు, కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఎం. నరసింహారావు, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జడ్పి పాఠశాల విద్యార్థుల ప్రతిభ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల పెద్ద దోర్నాల విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. పెద్ద దోర్నాల మండల పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల షేక్. బషీర్ అను విద్యార్థి 600 మార్కుల గాను 588 మార్కులు సాధించి పెద్ద దోర్నాల మండలంలోనే ఉన్నత స్థానంలో నిలిచాడు. పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షేక్ మాజ్ 576 మార్కులు సాధించి సత్తా చాటారు. షేక్ చాందిని, షేక్ అస్మత్ 574 మార్కులు సాధించారు. అలాగే పాఠశాలో 40 మంది బాల, బాలికలు 500 మార్కులు పైన సాధించి అద్భుతమైన ప్రతిభను కనపరిచారు. 190 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా ఇందులో 157 మంది ఉత్తీర్ణులై 83 శాతం సాధించారు. 120 మంది ఫస్ట్ క్లాస్ పాస్ అయ్యారు. 26 మంది సెకండ్ క్లాస్ పాస్ అయ్యారు. 11 మంది థర్డ్ క్లాస్‌లో పాస య్యారు. పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటి , ప్రథమ స్థానంలో నిలిచిన షేక్ . బషీర్ ను మరియు వారి తల్లిదండ్రులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు అనసూయదేవి, స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి, సీనియర్ ఉపాధ్యాయురాలు విజయ మాణిక్యం, కిరణ్ కుమార్ , పోలయ్య, మీటే నాయక్, వెంకట శివ కుమారి, చంద్రమౌళి, శిరీష రాణి,పి. రామా నాయక్, హెచ్ . రామా నాయక్,ఆంజనేయులు, ఆవులయ్య, ప్రసాద్, అనిత, రసూల్, నరేష్, ఉపాధ్యాయేతర సిబ్బంది, తదితరులు, విద్యార్థులను పాల్గొని హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## పది ఫలితాల్లో జడ్పి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్రం హేమ 502 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. బూదాటి విజయలక్ష్మి 574, ద్వితీయ స్థానం కంచర్ల జెరూషా 569 తృతీయ స్థానంలో నిలిచారు. 500 మార్కులు దాటిన విద్యార్థులు 27 మంది ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాకులు వి.ఫణి సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలతో పాఠశాలకు పేరు తెచ్చిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయ తదితర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం అభినందనీయం: సిఐ



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరులో ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం అభినందనీయమని వేమూరు సిఐ వీరాంజనేయ అన్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రమైన కొల్లూరు లోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో జరిగిన స్కూల్ యానివర్సరీ డే ఘనంగా నిర్వహించారు.

## పది ఫలితాల్లో హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ





వేటపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదల కావడం జరిగింది. ఈ ఫలితాలలో జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లిలో చదువుతున్న సజ్జా దివ్యశ్రీ ఒక నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో చదువుచూ రికార్డు స్థాయిలో 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించి పందిళ్ళపల్లి హైస్కూల్‌కు, గ్రామానికి, చీరాల నియోజక వర్గమునకు, బాపట్ల జిల్లాకి పేరు తీసుకుని రావడం జరిగింది. మార్కులు వరుసగా 99, 99, 98, 100, 100, 100. తరువాత ఉప్పాల నవ్య సుధ 591, పృధివి ధనుష్589, కె శ్యామ సాయి శ్రీ ం 589, కోడూరి స్వేచ్ఛ మణి 589, పొగడ దండ శ్రావణి 588, గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 587 మార్కులు సాధించడం జరిగింది. 550 అంతకంటే పైగా మార్కులు సాధించిన వారు 20 మంది కలరు. 500 అంతకంటే పైగా మార్కులు సాధించిన వారు 27 మంది గలరు. మొత్తం 79 మంది స్టూడెంట్స్ పరీక్షలకు హాజరు కాగా 68 మంది పాస్ కావడం జరిగింది. స్కూల్ పాస్ పర్సంటేజీ 86. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఊటుకూరు శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి రొండా దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు, గ్రామస్తులు మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి పేరు తెచ్చినందుకు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సిద్ధార్థ విజయభేరి







భట్టిప్రోలు,మెజర్‌న్యూస్: స్థానిక సిద్దార్ద ఇంగ్లీష్మీడియం హైస్కులు విద్యార్థులు విజయభేరి మోయించి నట్లు ప్రిన్సిపాల్ వేల్పూరి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరీక్షకు హాజరైన వారు 26 మందికి గాను 26మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫస్ట్ ర్యాంక్. వేల్పూరి శేష సాయి 589,సెకండ్ ర్యాంకు షేక్ సానియా నూరా 588,మూడవ ర్యాంకు డొక్కు నాగ భవాని 586,ఫోర్త్ ర్యాంకు గాజుల భానుశ్రీ 580,మరియు శేషం భువన శ్రీ 580 మార్కులు సాధించారన్నారు. ఇప్పటివరకు గత 18 సంవత్సరాల నుండి పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్అని. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి సహకరించిన విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు,టీచర్స్ కి,స్కూల్ హెచ్ఎం భారతి,ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావులు అభినందనలు తెలియజేశారు.

## హ్యాట్రిక్ ఫలితాలు సాధించిన హైవెండ్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గత మూడు సంవత్సరాల నుంచి హైవెండ్ హైస్కూల్ విద్యార్థులు 10 వ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాదిస్తున్నారు. విద్యార్థులు కె.తేజస్వి ని 569,బి.యమున 565 ,కె.బేబీ వెంకట కీతిక 564 మార్కులు సాధించి 100 నూరుశాతం ఫలితాలు సాధించారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హైవెండ్ హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయచంద్రరావు, మేనే జింగ్ డైరెక్టర్ సాయి మహేంద్రబాబు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్వితీయ స్థానంలో జేమ్స్ పబ్లిక్ స్కూల్




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బుధవారం విడుదలైన ఎస్ ఎస్ సి పరీక్ష ఫలితాలలో బాపట్ల పట్టణం శృంగారపురంలో ఉన్న జేమ్స్ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ పట్టణంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. సిహెచ్ హారిక 593, ఎస్ నాగ మనస్వి 592 మార్కులు సాధించారు 99 శాతం ఉత్తీర్ణతతో 50% విద్యార్థులు 500 పైచిలుక మార్కులు సాధించి పట్టణంలో ఉత్తమ పాఠశాలగా పేరొందింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆదెళ్ల విజయ్ కుమార్ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినం దించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. టపాసులు కాల్చుకొని సంబరాలు చేసుకున్నారు.

## సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏరువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. ఏరువారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 45 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.లక్ష్మి ప్రసన్న 600కు 586 మార్కులు సాధించింది మధుకిరణ్ 583 మార్కులు, జి.మణికంఠ 578 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు ముంతాజ్ బేగం, ఉపాధ్యాయులు అభినందించారు.

## పుస్తకాలు మానవ వికాసానికి దోహదపడతాయి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పుస్తకాలు విజ్ఞానానికి, మనోవికాసానికి దోహదపడతాయని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల యొక్క ప్రాముఖ్యత, వాటి విలువ ను తెలియజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు మంచి మిత్రులని, విజ్ఞానాన్ని వినోదాన్ని కలిగించి మానవికాసానికి దోహదపడతా యని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎం ఇందుమతి, డిఎల్ ప్రసన్న లక్ష్మి, బి .రాజేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ యాత్రికులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తీవ్రంగా ఖండించారు. గిద్దలూరు పట్టణంలో బుధవారం సాయంత్రం ఉగ్రమూకల దాడిలో మరణించిన వారికి సంతాప సూచకంగా శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ శంకర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని కోరారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ లో పర్యాటక రంగం అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేని పాకిస్థాన్ ఉగ్రవాదులను ప్రేరేపించి పర్యాటకులను చంపడం పిరికి పంద చర్యగా భావించారు. పాకిస్థాన్ పై తీవ్రమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఉగ్రవాదానికి సరైన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో హిందూ సంఘాల నాయకులు పోలంరెడ్డి బాలకృష్ణారెడ్డి, చేరెడ్డి ఎర్రారెడ్డి,శివపురం మురళీకృష్ణ, ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు ఎస్వి కృష్ణారావు, బిజెపి నాయకులు ముప్పూరి శ్రీనివాసులు పలువురు హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల కీర్తిని పెంచిన బాలికలు







బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో ప్రవేట్ స్కూల్ లకు దీటుగా పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు సత్తా చాటారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థిని సజ్జా దివ్యశ్రీ 596 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం పెసర్లంక గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని టి సుహిత 594 మార్కులతో ద్వితీయ స్థానం లో నిలిచింది. బాపట్ల పట్టణంలోనే సరస్వతీ మెమోరియల్ గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థిని షేక్ జుహార 593 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. జిల్లాలోని ఎయిడెడ్ స్కూల్ లలో 24 పాఠశాలలో 611 మంది విద్యార్థులకు 446 ఉత్తీర్ణత సాధించారు 73% ఉత్తీర్ణత నమోదయింది. ఆశ్రమం స్కూల్లో ఒక్క పాఠశాల ఏడుగురు గాను ఏడుగురు ఉత్తీర్ణులు సాధించారు. బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 3 పాఠశాలలో 130 గాను 120 ఉత్తీర్ణత సాధించి 92.31% నమోదయింది, ఏ పీ ఎం ఎస్ 66 మందికి 49 ఉత్తీర్ణత సాధించారు 84.85% నమోదు, ఏపీ ఆర్ ఐ ఈ ఎస్ 66 మందికి 49 ఉత్తీర్ణత 74% నమోదు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ 8 స్కూల్ లలో 580 మందికి 519 ఉత్తీర్ణత 89.48% నమోదు, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ 5 స్కూల్ లలో 57 మందికి 38 ఉత్తీర్ణత 66.67%, ప్రభుత్వ పాఠశాలలో 13 స్కూల్ లలో 656 మందికి 423 ఉత్తీర్ణత 64.48%, కేజీబీవీ 4 స్కూల్ లలో 141 మందికి 129 ఉత్తీర్ణత 91.49%, ఎం పి ఎల్ 7 స్కూల్లో 667 మందికి 415 ఉత్తీర్ణత 62.22%, జిల్లా పరిషత్ పాఠశాలలో 6254 మందికి 6027 ఉత్తీర్ణత 96.37% నమోదు. జిల్లాలో 212 ప్రభుత్వ పాఠశాలలో బాలురు 4609 బాలికలు 4626 పరీక్షలకు హాజరవ్వగా బాలురు 4051 బాలికలు 4178 ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 9235 విద్యార్థులకు 8229 ఉత్తీర్ణతతో 89.11% నమోదయింది. 126 ప్రైవేటు స్కూల్లలో 6947 మందికి 5357 ఉత్తీర్ణత 77.11% నమోదు. ఈ సంవత్సరం ప్రైవేట్ స్కూళ్ల ఉత్తీర్ణత కంటే ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత అధికం.

## ఉపాధి పనులను ఎంపిడిఓ పరిశీలన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల, కొమరోలు గ్రామపంచాయతీలలో జరుగుతున్న అమృత సరోవర్ ఉపాధి హామీ పనులను బుధవారం నాడు స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పని వివరాలను పనికి వచ్చిన కూలీలను వారి మస్టర్ వివరాలు అడిగి తెలుసుకుని, సిబ్బందికి, కూలీలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే వేసవిలో అందే ప్రత్యేకమైన కూలికి ఎంత మేరా పని చేస్తే గిట్టుబాటు కూలి కూలీలకు అందుతుందో అవగాహన కల్పించి, అందుకు సంబంధించిన కొలతలను కూడా వారికి అవగాహన పడేలా తెలియజేయాలని సూచించారు. కూలీలు కూడా సిబ్బంది చెప్పిన సూచనలను పాటించి నామమాత్రపు పనులు చేయకుండా గిట్టుబాటు కూలి పడేలా పనులను చేసుకోవాలని, ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం కూలీలకు గిట్టుబాటు ధర పడేలా తగు అవకాశం కల్పించినందున ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన కూలీలందరూ ఉపాధి హామీ పనులకు వచ్చి లబ్ధిని చేకూర్చుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.




## సెయింట్ జోసెఫ్ విద్యార్థుల ప్రతిభ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉలవపాడు కు చెందిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి విజయభేరి మోగించారు.మండల స్థాయిలో సిహెచ్ వెంకటరామిరెడ్డి 592/600 మండల స్థాయిలో ప్రథమ స్థానం,కె భవ్యశ్రీ 585/600 ద్వితీయ స్థానం,కె పూజిత నాగశ్రీ 584/600 తృతీయ స్థానం సాధించిన ట్లు కరస్పాండెంట్ కె.వి వర్గీస్ తెలిపారు.అత్యుత్తమ ప్ర తిభ కనబరచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కె.వి వర్గీస్,కె.వి షీనా, అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు యూనిఫామ్ అందజేత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి లోని 43 మంది ఎన్. సి. సి. క్యాడేట్స్ కు, ఒక్కొక్కరికి 4,400 రూపాయల చొప్పున, మొత్తం 1,89,200 రూపాయలను ప్రభుత్వం మంజూరు చేయటం జరిగింది. హైస్కూల్ లోని ఎన్. సి. సి. సెకండ్ ఆఫీసర్ అయిన తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 43 మంది ఎన్. సి. సి. క్యాడెట్స్ కు ఒక్కొక్కరికి రెండు జతల ఖాకి యూనిఫామ్ లు, ట్రాక్ సూటు, రెండు జతల బూట్లు, రెండు టీ షర్టు, బెల్టు, నేమ్ ప్లేట్, లైన్ యాడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. శేఖర రావు సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. మిగిలిన డబ్బులను క్యాడేట్స్ కు సమంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్. సి. సి. సెకండ్ ఆఫీసర్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్యాడేట్స్ యూనిఫామ్, బెల్టు, నేమ్ ప్లేట్ లైన్ యాడు బూట్లు ధరించడం వలన వారిలో దేశభక్తి, క్రమశిక్షణ, త్యాగం, ధైర్యం మొదలైన గుణాలు అలవడి సమాజ సేవ లో ఉత్సాహంగా పాల్గొంటారని అన్నారు. అంతేకాకుండా ఎన్. సి. సి. లో చేరడం వలన ఉన్నత విద్య లో, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కూడా ఉంటుందని, ఈ అవకాశాన్ని స్టూడెంట్స్ అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.లలితా పరమేశ్వరి, ఉమ్మిటి వేణుగోపాలరావు, సిహెచ్ భవానీ దేవి, విఎల్ నరసింహం, బుద్ధి మోహనరావు, ఎద్దు రత్నం, గుంటూరు శివశంకర్, చైతన్య మొదలగు వారు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## శ్రీ గౌతమి స్కూల్ ప్రభంజనం



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమి హై స్కూల్ ప్రభంజనం సృష్టించింది. చీరాల మండలం రోశయ్య కాలనీకి చెందిన ఏ కుదుస్ అనే విద్యార్థి 600 మార్కులకు గాను 596 అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థి కుదూస్ కు శ్రీ గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ ఎంవి విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్ తినిపించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్కూల్లో విద్యార్థులకు అపార అనుభవం కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందించడంతోపాటు క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దటం శ్రీ గౌతమి విద్యా సంస్థల లక్ష్యమని అన్నారు. ఇంతటి ఘన విజయం సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మవారి ఆలయానికి లక్ష విరాళం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్లలోని అమ్మవారి దేవాలయం కు దిరిశాల యెసురెడ్డి లక్ష రూపాయలు విరాళంను అందచేశారు. మారెళ్ళ గ్రామంలో శ్రీ పోలేరమ్మ శ్రీ గంగమ్మ పోతురాజు స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం సందర్భంగా మారెళ్ళ గ్రామ నికి చెందిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దిరిశాల వెంకటరమణారెడ్డి మనవడు, దర్శి మాజీ ఎమెల్యే దిశాల రాజ గోపాల్ రెడ్డి తనయుడు, దిరిశాల యేసు రెడ్డి గుడికి లక్ష రూపాయలు విరాళం అందచేశారు. ఏసు రెడ్డిని శ్రీశైలం, కాణిపాకం ఆర్యవైశ్య అన్నదాన సత్ర కమిటీ మెంబర్ గార్లపాటి సుబ్బారావు, ఆర్యవైశ్య యువజన సంఘం గార్లపాటి కృష్ణ , ఆర్యవైశ్య మండల ఉపాధ్యక్షుడు



గార్లపాటి శ్రీనివాసరావు, రజక సాధికార కమిటీ దర్శి కన్వీనర్ పూరిమెట్ల ఎల్లయ్య,టీ.లక్ష్మీనారాయణ చాత్తాద శ్రీ వైష్ణవ సాధికార కమిటీ స్టేట్ మెంబర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాంతి ర్యాలీ నిర్వహించిన వైఎస్‌ఆర్సీపి




బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల వైఎస్‌ఆర్సీపి సమన్వయకర్త కోన రఘుపతి ఆదేశాల మేరకు జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని బుధవారం వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సీపి నియోజకవర్గ పట్టణ మండల అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాశిరెడ్డి నాయన ఆశ్రయం దాతల సహకారం మరువలేనిది



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంట నందు దుగ్గా రాజశేఖర్ రెడ్డి వారి స్నేహితుల ఆర్థిక సహకారంతో బుధవారం భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ సెల్ కార్యదర్శి పిడతల రమేష్ రెడ్డి డిగ్రీ లెక్చరర్ పంట శివమల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్లాస్టిక్ రహిత భోజనం ఏర్పాటు చేయడం పేదల ఆకలి తీర్చడం చాలా గొప్ప విషయం అన్నారు. కాశి నాయన జీవించిన కాలంలో పురాతన దేవాలయాలు అభివృద్ధి చేస్తూ అక్కడ భోజనాలు ఏర్పాటు చేసే వారన్నారు అదే పరంపరలో ప్రస్తుతం కూడా కాశినాయన ఆశ్రమం దగ్గర నిరంతరం ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రతి ప్రతి బుధవారం భోజనానికి ఆర్థిక సాయం అందిస్తున్న దాతలకు, భోజనం ఏర్పాటు కోసం కృషి చేస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకుని మరియు కమిటీ వారిని అభినందించారు. దాతలు అధిక సంఖ్యలో ఆర్థిక సాయం అందించి పేదల ఆకలి తీర్చటం మహాభాగ్యం అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు, వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ వైజా రమణమ్మ, బైరెడ్డి బాల్రెడ్డి,ఎన్ టి వి విలేకరి కాశిరెడ్డి,రాచర్ల సూర్య విలేకరి గిద్దలూరు కాశయ్య, రాచర్ల విశాలాంధ్ర విలేఖరి కాకి అంకయ్య, ఈదుల వెంకట్రాంరెడ్డి, ఆర్టీసీ విశ్రాంత కంట్రోలర్ వెంకటేశ్వర్లు, టీ కొట్టు నారాయణమ్మ కిరాణం కొట్టు లక్ష్మీదేవమ్మ కాశి నాయన భక్తురాలు లక్ష్మీనరసమ్మ,నారాయణమ్మ, లెక్చరర్ పాలకొలను రవీంద్రారెడ్డి,తదితరులు శ్రీ శ్రీ భగవాన్ కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

# జనసేన పిలుపు మేరకు నిరసన తెలిపిన విన్నకోట



బాపట్ల, మేజర్‌న్యూస్: జమ్ము కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఖండిస్తూ 3 రోజులు సంతాప దినంగా ప్రకటించారు. రాజకీయ, సిని, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు సహా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించారు. ముష్కరుల దాడికి నిరసనగా గుంటూరు జిల్లా మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి శాంతి యుత క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు పిరికిపంద చర్యగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పర్యాటకులు అమాయకంగా ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని వ్యాఖ్యానించారు. బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీపంలో అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి పిరికిపంద చర్య. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అత్యంత హేయం. ఈ దాడిలో మన తెలుగువారు మరణించడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు కారుమూరి అంజేనేష్, పసుపులేటి మహేష్, పడమటి ధర్మారావు గౌడ్, కామిశెట్టి సాయిబాబు, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, సాయిన రాంబాబు, గిరిగంటి శ్రీనివాసరావు, తిరుమల శెట్టి సాగర్, దేగల అజయ్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, దండుప్రోలు దుర్గాప్రసాద్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల పండించిన పంటలను కొనుగోలు చేయాలి: పి.జమలయ్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కౌలు రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం మద్దత్తు ధరలకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో బుధవారం సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సీపీఐ బృందంతో కలిసి జిల్లాలోని మూలపాలెం, నరసాయపాలెం, కంకటపాలెం పలు గ్రామాల్లో పర్యటించి కౌలురైతులు ధాన్యం అమ్ముకోవడంలో ఎదురవుతున్న సమస్యలు అడిగి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ ఈ–పంటలో నమోదు కానీ కౌలు రైతులు పండించిన పంటను రైతు సేవా కేంద్ర అధికారులు ధృవీకరించి మద్దతు ధరల ప్రకారం కొనుగోలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో 90 శాతం కౌలు రైతులే వరి సాగు చేపడుతున్నారని వీరందరికీ గుర్తింపు కార్డులు రాలేదన్నారు. దీంతో ఈ -పంటలో నమోదు చేసుకోలేకపోయారన్నారు. కౌలు గుర్తింపు కార్డులు వచ్చిన వారికి కూడా ఈ -పంట నమోదులో చేయడంలో లోపాలు జరిగినట్లు కౌలు రైతులు తెలిపారన్నారు. ఈ పంటలో నమోదు కాకపోవటం వల్ల ధాన్యం పండించిన రైతులు బయటి మార్కెట్లో తక్కువ రేటుకు అమ్ముకొని నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ క్రాప్‌లో నమోదు కానీ కౌలురైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని దానికి సత్వరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లాలో ఖరీఫ్,లేట్ ఖరీఫ్, రబి సీజన్లో కలిపి 1,80,000 మెట్రిక్ టన్నులు దాన్యం దిగుబడులు వచ్చాయని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, బాపట్ల మండలం రైతులు పాల్గొన్నారు.

# షాలోమ్ మినిస్ట్రీస్ చేతిపంపులు ఏర్పాటు




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కసినపల్లె గ్రామానికి చెందిన షాలోమ్ మినిస్ట్రీస్ సొసైటీ ఆధ్వర్యంలో లెటర్ సి ఇండియా ట్రస్ట్ ఆర్థిక సహాయంతో బుధవారం నాడు మండల పరిధిలోని నరసింహుని పల్లి,కసినపల్లి ఎస్సీ కాలనీలలో చేతిపంపుల కొరకు బోర్లు వేయడం జరిగింది. ఈ సందర్భంగా షాలోమ్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు బిజ్జం చిన్న నరసయ్య మాట్లాడుతూ లిటర్సి ఇండియా ట్రస్ట్ ద్వారా మండలంలో సుమారు 15 వయోజన విద్య కేంద్రాల ద్వారా నిరక్షరాస్యలకు అక్షరాస్యులు చేసే కార్యక్రమం చేపట్టి కొనసాగుతుందని, అలాగే మండలంలో ప్రజలకు నీటి దాహర్ని తీర్చే దానికి లీటరసి ఇండియా ట్రస్ట్ వారు ఆర్థిక సహాయాన్ని అందించి కాలనీలో చేతిపంపులు ఏర్పాటుకు సహకరించి నందుకు మినిస్ట్రీస్ తరఫున మరియు మండల ప్రజల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ కాలనీలలో చేతిపంపులను ఏర్పాటుకు కృషి చేసిన షాలోమ్ మినిస్ట్రీ సొసైటీ వారికి ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పిఓలు మరియు దాసు, దీవెనమ్మ, బిజ్జం చిన్న నరసింహులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: బాటసారుల దా హార్తిని తీర్చేందుకు దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.బుధవారం మండల కేంద్రమైన భట్టి ప్రోలు లో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యులు గాత్రం నారాయణ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ మంత్రి ఆనందబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారులు తాగునీటికి ఇబ్బంది పడకుండా చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.ప్రతి సంవత్సరం నారాయణ తన సొంత ఖర్చులతో వేసవికాలం పొడవునా చలివేంద్రాన్ని కొనసాగించడం గొప్ప విషయమన్నారు. పలువురికి ఆనందబాబు మజ్జిగ మంచి నీరును గ్లాసుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,డొక్కు శ్రీనివాసరావు లు,ఎడ్ల జయసీల రావు, ఉ క్కడాల ఆనంద్,వి నాగేశ్వరరావు,కొలుసు పోతురాజు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన సాహితీ



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చీరాల నారాయణ స్కూల్ విద్యార్థి అరుదైన రికార్డు సొంతం చేసుకోండి. మాచవరపు సాహితీ 598 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో నిలిచింది. ఈ సందర్భంగా స్కూల్లో నిర్వహించిన అభినందన సభలో విద్యార్థి సాహితీని ప్రిన్సిపల్ నిరూపమా, ఏటీఎం శ్రీనివాస్ మూర్తి అభినందించారు. మొదటినుంచి పట్టుదలతో, కష్టపడి చదువుతూ పది ఫలితాల్లో సాహితీ అనుకున్న లక్ష్యాన్ని చేరుకుందని చెప్పారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో తన పదో తరగతిలో ఇంతటి స్కోర్ సాధించానని విద్యార్థి సాహితి తెలిపారు. కార్యక్రమంలో సాహితీ తల్లిదండ్రులు మాచవరపు సత్యం,అనంతలక్ష్మిలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన అన్నా వెంకట రాంబాబు**



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం అయన మార్కాపురంలో మాట్లాడుతూ 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐక్యంగా నిలుస్తుందని తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పత్రికా కార్యాలయంపై దాడి, కలెక్టర్‌కు వినతిపత్రం



బాపట్ల మేజర్ న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ప్రముఖ దినపత్రిక కార్యాలయంపై తెదేపా నాయకులు దాడి చేసి కంప్యూటర్లు, ఫర్నీచర్ ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం బాపట్లలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. దాడిఘటనను తీవ్రంగా ఖండించారు. ఇది అప్రజాస్వామికమని తప్పు బట్టారు. బాధ్యతాయుత ప్రజాప్రతినిదులుగా వుండి పత్రికా కార్యాలయంపై దాడికి దిగడం హేయమైన చర్య అన్నారు. దాడికి నిరసనగా బుధవారం పాత్రికేయులు జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయాలవద్ద నిరసన తెలిపారు. జర్నలిస్టులపై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. వాడిచేసిన వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడులు చేసి, కేసులు పెట్టి పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేయాలనుకోవడంపై ఆగ్రహం వ్యక్త చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట మురళీ, ఏఎస్పీ విఠలేశ్వర్ లకు వినతిపత్రం అంద జేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాత్రికేయులు బి. రమణారెడ్డి, ఆర్ ధనరాజ్, రాఘవ, అంజయ్య, ప్రశాంత్, ఉమా మాహే శ్వరరావు, పి.వెంకట్, గణేష్, శ్రీని వాసరావు, కోటేశ్వరరావు, రవితేజ, జన్నాథరావు, చంటి, బొట్టు కృష్ణ, సాల్మన్ రాజు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన ఎస్బిఎన్ఆర్ఎం విద్యార్థులు




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని ఎస్బిఎన్ఆర్ఎం విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి తమదైన శైలిలో సత్తాను చాచటం జరిగింది. సందర్భంగా తమ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థి అయినా తహసిన్ 575 మార్కులతో తన సత్తాను చాటగా వసంత కుమార్ 574 జాస్మిన్ 573 మార్కులతో ఇలా 550 పైగా మార్కులు పొంది 9 మంది విద్యార్థులు సత్తా చాటగా 500 కు పైగా సుమారు 30 మంది విద్యార్థులు తమ సత్తాను చాటడం జరిగింది. ఉత్తమ ప్రతిభను కనపరిచి మండలంలో ఎస్బిఎన్ఆర్ఎం పాఠశాల ప్రగతిని మార్మోగించి తమ దైన చేరిలో చెత్తా చాటిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ బి నారాయణమ్మ, ఎస్ ఎల్ వి ఎడ్యుకేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి,ప్రిన్సిపల్ రేవతిలు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టి, అభినందించి సంబరాలు జరుపుకోవడం జరిగింది.

## సంస్థాగత కమిటీలే పార్టీకి వెన్నుముక



పామూరు, మేజర్‌న్యూస్: సంస్థాగత కమిటీలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముకని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం గ్రామ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ బలమైన గ్రామ కమిటీలు ఉన్న చోట్ల తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా మారుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దాదిరెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కల్లూరి తిరుపతయ్య, టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు,యిర్రి కోటిరెడ్డి, వింజం కొండయ్య(ఎమ్మెల్యే),వింజం మధుబాబు, బద్దిపూడి మార్కు, అబ్బూరి శేషయ్య వింజం మల్లికార్జున, కొంపల్లి రాజేంద్ర, ఎలిసా, గుర్రం నాగేశ్వరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా బిజెపి కొవ్వొత్తుల ప్రదర్శన




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జమ్మూ కాశ్మీర్ లోని పహల్గవ్ లో జరిగిన ముష్కర ఉగ్రవాద దాడిని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. పాకిస్తాన్ ఖబడ్దార్, ఉగ్రవాదం నశించాలి, భారత్ మాతా కీ జై, నినాదాలతో జరిపిన ఈ కార్యక్రమంలో బంగారు బాబు మాట్లాడుతూ భారతదేశం చేతిలో ఎన్నిసార్లు చావుదెబ్బలు తిన్నా కూడా పాకిస్తాన్ వక్రబుద్ధి మారలేదని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్ కు నరేంద్ర మోదీ ప్రభుత్వం చరిత్రలో మరచిపోలేని గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మి నారాయణ, పట్టణ,రూరల్ అధ్యక్షులు బాల నారాయణ, పేరి రెడ్డి,శ్రీనివాస్ రాజు, మామిడి రమేష్ కుమార్, కొత్రా రామకృష్ణ, నాళం నరేష్, కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, నటరాజన్, గుగ్గిలం శ్రీను , విశ్వహిందూ పరిషత్ నాయకులు శివనారాయణ, ప్రతాప్, భావనారాయణ, రత్తయ్య, బండ్రెడ్డి రజని, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల బోధనే ఆదర్శం




బాపట్ల, మేజర్‌న్యూస్: నేడు ఉన్నత స్థానాల్లో నిలిచిన ప్రతి ఒక్కరూ గతంలో ప్రభుత్వ పాఠశా ల్లోని విద్యాభ్యాసం చేశారనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించి వారి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉప్పలదిన్నే గోపీనాథ్ పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరం ముగింపుని పురస్కరించుకుని బుధవారం శ్రీనివాస కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయటంపై ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు సహకారం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్య బోధన పై చర్య తీసుకుంటున్న బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విధానాలను ఆయన వివరించారు. ఐదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఆరో తరగతిలోకి వెళ్తున్న ప్రతి విద్యార్థికి జామెంట్రీ బాక్స్, పెన్ను, పెన్సిల్లు బహుమతులగా అందజేసి వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రేవతి, ఉపాధ్యా యులు పావని, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఏ.వి వి. ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తను ఫలితాలు సాధించారు. 600కి గాను కొండ శ్యామ్ 483 సాధించి ప్రథమ స్థానంలో నిలువగా , మరుప్రోలు. ఋషి నాగార్జున రెడ్డి 431 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, కోట వెంకట సాయి రెడ్డి 423 మార్కులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పరచిన అభినందన సభలో పాఠశాల అత్యధిక మార్కులు సంపాదించి మొదట స్థానంలో నిలిచిన విద్యార్థికి రు.2000, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి రు.1500 తృతీయ స్థానంలో నిలచిన విద్యార్థికి రు.1000 పాఠశాల తరఫున బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి ఫలితాల కృషికి దోహదపడిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండలంలో 85.26 శాతం ఉత్తీర్ణత

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం ప్రకటించిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మండలంలో 85.26 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత అయినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా మండలంలో మొత్తం 346మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుగా 295 మంది పాసైనట్లు తెలిపారు. ఈసందర్భంగా మండలంలో సిఎస్ పురం హైస్కూలు 81.53,అంబవరం 93.75,డిజిపేట 75.68,సి.నాగులవరం 85.71,శీలంవారిపల్లె 87.50,నల్లమడుగుల 95.83,పెదరాజుపాలెం 80.95,అరివేముల 86.67 డివి శాంతినేకతన్ 88.24,కెజిబివి 84.38,సెయింట్ మేరీస్ 100 శాతం మంది విద్యార్థులు పాసైనట్లు అదేవిధంగా మండలంలో పెదరాజుపాలెం హైస్కూలు విద్యార్థి బి.యశస్వి 581 మార్కులతో మండలంలో మొదటి స్థానం,సిఎస్ పురం హైస్కూలు విద్యార్థి బి సహస్రలక్ష్మీ 566 మార్కులతో రెండవ స్థానం,నల్లమడుగుల హైస్కూలు విద్యార్థి షేక్ హఫీజ 561 మార్కులతో మూడవ స్థానం సాధించినట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.



## విద్యార్థులకు అభినందనలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని సుంకేసుల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ల లోని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులను స్కూల్ చైర్మన్ పెద్ది మస్తాన్, సుంకేసుల టీడీపి నాయకులు అభినందించారు.

## నరేష్ రెడ్డి స్కూల్లో 93శాతం ఉత్తీర్ణత





కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు లోని నరేష్ రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 93శాతం పాసై ఉత్తమ ప్రతిభను కనబరిచారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కృష్ణారెడ్డి 540 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచిన వై నాగా స్నేహను, 527 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన మహేష్ ను, 518 మార్కులతో మూడో స్థానంలో నిలిచిన వెంకటలక్ష్మిని, 508మార్కులతో నాలుగు స్థానంలో నిలిచిన రేవతిని మరియు తోటి విద్యార్థులను పాఠశాల సిబ్బందితో కలిసి అభినందించడం జరిగింది. మొత్తం మీద పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థుల్లో 93% మంది పాసై తమ పాఠశాలకు మండలానికి మంచి పేరు తీసుకురావడం పట్ల పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రభంజనం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 100 శాతం ఫలితాలు సాధించింది. సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థి సిహెచ్ వెంకటరామిరెడ్డి మండలంలోని అత్యధికంగా 592/ 600 మార్కులు సాధించాడు. మండలంలో 12 హైస్కూ ల్లు ఉన్నాయి. వీటిలో ప్రైవేట్ స్కూలు-2,మిగిలిన 10 పాఠశాలలు ప్రభుత్వ రంగానికి చెందినవి. ఉలవపాడుకు చెందిన శ్రీ సాయి ప్రైవేటు స్కూల్ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 96% ఫలితాలను సాధించింది. పెద్ద పట్టపుపాలెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 94.11 శాతం,కరేడు కేజీబీవీ పాఠశాలకు 93.93 శాతం,కరేడు పీవీఎస్ఎస్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 89.70శాతం, భీమవరం జడ్పీహె చ్ఎస్ 89.65,చాకిచర్ల జడ్పీహెచ్ఎస్ మరియు వీరే పల్లి మోడల్ స్కూల్ 88.37 శాతం,ఉలవపాడు ప్రభుత్వ పాఠశాల 81.35,కరేడు ఏపీటీడబ్ల్యూపిఎస్ బాలి కల పాఠశాల 80.64,రామాయపట్నం జడ్పీహెచ్ఎస్ 80.35,కరేడు ఏపీటిడబ్ల్యూపిఎస్ బాలురు పాఠశాల 76.92శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పివి రమణయ్య బుధవారం తెలిపారు.






# పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

## కార్పొరేట్ విద్యకు ధీటుగా రాణించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ప్రైవేటు విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తాను చాటారు. అద్భుత ఫలితాలు సాధించి ప్రతిభను కనబర్చారు.

**శ్రీ హర్షిణి విద్యార్థుల ప్రభంజనం...**

బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మార్టూరు శ్రీ హర్షిణీ విద్యార్థులు అత్యధిక మార్పులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించారు జొన్నలగడ్డ భాను ప్రత్యూష అను విద్యార్థిని 592 మార్కులతో టౌన్ ప్రథమ స్థానాన్ని సాధించింది రావుల నీరజ చౌదరి 590 మార్కులతో ద్వితీయ స్థానాన్ని సాధించారు. వినీల్ కృష్ణ కార్తీక్ 588 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు. 550 పైగా మార్పులు సాధించిన విద్యార్థుల సంఖ్య 15 మంది. 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 23 మంది . ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్కూల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో శ్రీహర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మార్టూరు ప్రాంతంలో కూడా తక్కువ మంది విద్యార్థులతో కార్పొరేట్ స్థాయికి ఏమాత్రం తగ్గకుండా విద్యను బోధిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణీ అని తెలియజేశారు. ఈ విజయానికి కారణమైన అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆంజనేయులు, నిర్మలా మేడం, విద్యాసంస్థల ఏవో అజయ్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

**591 మార్కులతో అక్షర...**

10 పరీక్షల్లో ఒంగోలు చెందిన కోవూరి అక్షర 591 మార్కులు సాధించిన సత్తాను చాటింది. ఒంగోలు నగరానికి చెందిన క్షర ప్రభుత్వ బాలికల హై స్కూల్ విద్యార్థిని. 591 మార్కులు సాధించి స్కూల్ పేరును నిలబెట్టింది. కార్పొరేటర్ విద్యను ప్రభుత్వ విద్య ఏమి తక్కువ కాదని అక్షర నిరూపించింది. ఉత్తమ మార్కులు సాధించిన అక్షరను స్కూల్ ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

**కొత్తపట్నం మండలంలో 87.32 శాతం ఉత్తీర్ణత...**

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కొత్తపట్నం మండలంలో 87.32 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాశాఖ అధికారిని పద్మావతి తెలిపారు. ఈతముక్కల హై స్కూల్ విద్యార్థిని ఏ గీతిక 591, కొత్తపట్నం హైస్కూల్ విద్యార్థిని టీ తేజస్విని 576, పి శిరీష 576 ఈతముక్కల విద్యార్థిని దుర్గాభవాని 572 మార్కులతో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచారన్నారు. 576 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 503 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. కొత్తపట్నం హైస్కూల్లో 246 మందికి గాను 2 09 మంది ఉత్తీర్ణులై 85 శాతం, ఈతముక్కల లో 145 మందికి గాను 128 మంది ఉత్తీర్ణులై 88 శాతం, అల్లూరి నందు 50 మందికి గాను 45 మంది ఉత్తీర్ణులై 90 శాతం, గమల్లపాలెం నందు 53 మందికి గాను 45 మంది ఉత్తీనులై 85 శాతం, ఆలూరు నందు 17 మందికి గాను 16 మంది ఉత్తీర్ణులై 95 శాతం, మోటు మాల నందు 28 మందికి గాను 24 మంది ఉత్తీనులై 8శాతం శాతం, కేజీబీవీ మోటుమాల 38 మందికి గాను 37 మంది ఉత్తీర్ణులై 98 శాతం సాధించారు. కొత్తపట్నంలో 246 మంది 142 మంది ప్రథమ స్థానంలోనూ 54 మంది ద్వితీయ స్థానంలోనూ 13 మంది తృతీయ స్థానంలోనూ పాస్ అవ్వడం జరిగిందన్నారు 40 మందికి 500 పైగా మార్కులు సాధించారని తెలిసింది. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది మిఠాయిలు తినిపించారు. ఈతముక్కల హెచ్ఎం చెంచు పున్నయ్య కొత్తపట్నం ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి, అల్లూరు హెచ్ఎం సుబ్బారావు గమల్లపాలెం హెచ్ఎం శ్రీనివాసరావు ఆలూరు హెచ్ఎం కోటమ్మ, మోటు మాల హెచ్ఎం జోసెఫ్, కేజీబీవీ ప్రిన్సిపల్ అరుణ విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

**శ్రీసూర్య విద్యార్థుల ప్రతిభ....**

పదవ తరగతి పరీక్ష ఫలితాలు ఒంగోలు అన్నవరప్పాడు 2వలైన్‌లోని శ్రీ సూర్య విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. మొత్తం 101 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 50 శాతం పైగా విద్యార్థిని విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారు. ప్రతి ఇద్దరిలో ఒక్కరు 500పైగా మార్కులు సాధించారు. ఎస్. దీక్షిత 600 మార్కులకుగాను 593 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. హృదయ లత 591 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపల్ బిఎస్ఆర్ శాస్త్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.








# డిగ్రీ ఫలితాల్లో శ్రీ హర్షిణి యూనివర్సిటీ ఫస్ట్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్సిటీ పరిధిలో మొదటి సెమిస్టర్ ఫలితాలు మంగళవారం విడుదల అయినాయి. అందులో శ్రీ హర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బిసిఏ విభాగంలో కే. సంధ్య 8.88 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, వి. కృష్ణ లాస్య 8.82 పాయింట్లతో రెండవ స్థానం సిహెచ్ అశ్విని 8.60 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బిఎస్సి కంప్యూటర్స్ విభాగంలో ఎస్. అమూల్య 8.75 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం సాధించారు. డి. ఉదయ్ కౌశిక్ 8.64 పాయింట్లతో రెండవ స్థానం, డి. విక్టోరియా 8.61 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీకాం కంప్యూటర్స్ విభాగంలో డి మానస 8.67 గ్రేట్ పాయింట్లతో మొదటి స్థానం, డి దివ్య 8.30 పాయింట్లతో రెండవ స్థానం, డి. వైష్ణవి 8.28 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వా కల్చర్ విభాగంలో కే. లావణ్య 7.88 పాయింట్లతో మొదటి స్థానం, ఎన్. నాగమణి 7.21 పాయింట్లు రెండవ స్థానం, పి. ధనుష్ 7.14 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ కెమిస్ట్రీ విభాగంలో జి. లేఖన 8.08 పాయింట్లతో మొదటి స్థానం, జి. నిత్య 7.90 పాయింట్లతో రెండవ స్థానం,ఏ వెంకట జ్యోతి 7.16 గ్రేడ్ పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బిబిఏ విభాగంలో కే. వెంకటలక్ష్మి 7.70 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, వై. స్పందన 7.14 పాయింట్లతో రెండవ స్థానం, ఎం మోహన మహతి 7.10 పాయింట్లతో మూడో స్థానం సాధించారు. బీఎస్సీ జువాలజీ విభాగంలో బి. రామాంజనేయులు 8.53లతో మొదటి స్థానం, పి. శ్రీలక్ష్మి 8.48 పాయింట్లతో రెండవ స్థానం, బి. మోజేష్ 8.46 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో వి ప్రవళిక 8.50 పాయింట్లతో మొదటి స్థానం, ఎం మందిరా రెడ్డి 8.21 పాయింట్లతో రెండవ స్థానం, పి హర్షిని 8.09 గ్రేడ్ పాయింట్లలో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ విభాగంలో ఆర్ లక్ష్మీ గంగోత్రి 8.27 గ్రేడ్ పాయింట్లతో మొదటి స్థానం, ఎం కృప 7.88 పాయింట్లతో రెండవ స్థానం, కే జయలక్ష్మి 7.32లతో మూడవ స్థానం సాధించారు. బిఏ విభాగంలో బి. అభిషేక్ 7.97 పాయింట్లతో మొదటి స్థానం, కే ఇందు 7.72 పాయింట్లు రెండవ స్థానం, కె జోసెఫ్ రత్నకుమార్ 7.55 లతో మూడవ స్థానం సాధించారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్, ప్రతాప్, శంకర్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## పాఠశాలలో సిమెంటు బెంచీలు ధ్వంసం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నత ప్లస్ కళాశాల యందు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ తిరపతయ్య తెలిపారు. బుధవారం ఉదయం పాఠశాల తెరిచే సమయానికి రాత్రివేళ సిమెంట్ బెంచీలు ధ్వంసం చేసి ఉండటంతో వెంటనే గ్రామపెద్దలకు పియంసి ప్రతినిధులకు తెలిపినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.



## 592 మార్కులతో సృజన్‌కుమార్ ప్రతిభ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: బుధవారం పదో తరగతి పరీక్షలు రాసిన వారు ప్రభుత్వం రిజల్ట్ ప్రకటించగా వెలిగండ్ల మండలంలోని నాగిరెడ్డిపల్లె ప్రైవేట్ స్కూల్ నందు చదువుతున్న శనిశెట్టి సృజన్ కుమార్ 592 కెవియన్ అండ్ ఎల్ హైస్కూల్, కెఎన్‌పురం, వెలిగండ్ల మండలం మండలంలో ప్రథమ స్థానం సాధించారు. నియోజకవర్గంలో రెండో స్థానంలో ఉన్నారు. వీరిని ఆ గ్రామములోని ప్రైవేట్ స్కూలు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## దాతల సహకారం స్ఫూర్తిదాయకం : డాక్టర్ సుందర్ ప్రసాద్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కరవాది ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని వైద్యులు డాక్టర్ సుందర్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం గ్రామ పెద్దలు లింగా లక్ష్మయ్య, చుండూరి అంజలి దేవీ కుటుంబ సభ్యులు ఒక్కొరు రూ 10 వేలు చొప్పున రూ 20 వేలు నగదును ఆసుపత్రి వైద్యులు ప్రసాద్‌కు అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధిలో తమ వంతు భాగస్వాములం అవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. దాతల సహకారం మరువలేమని, సమాజంలో ప్రతీ ఒక్కరికి మీ సేవా గుణం స్ఫూర్తిగా నిలుస్తోందని డా. సుందర్ ప్రసాద్ అభినందించారు.

## చీమకుర్తి విద్యార్థి కృష్ణ మనోహర్‌కు 593 మార్కులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్ : పట్టణంలో చేనేత కుటుంబానికి చెందిన శీలం వెంకట కృష్ణ మనోహర్ కు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 593/600 మార్కులు సాధించారు. స్థానిక చైతన్య స్కూలులో పదవ తరగతి చదివారు. చీమకుర్తి పట్టణంలో చిరు వ్యాపారం చేసుకుంటున్న శీలం రాజారావు, తులసి దంపతుల రెండవ కుమారుడు కృష్ణ మనోహర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల కృషితో పదో తరగతిలో 593 మార్కులు సాధించానని, చాలా సంతోషంగా ఉందని కృష్ణ మనోహర్ తెలిపారు.

## రోస్టర్ పాయింట్లతో మాదిగలకు తీవ్ర అన్యాయం

### ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్ మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ లోపాలతో కూడిన ఆర్డినెన్స్ సరిచేసి వెల్లి ఉపకరాలకు ఒకటి, మాదిగలకు ఏడు, మాలలకు ఏడు శాతం రిజర్వేషన్ కల్పించి సమన్యాయం చేసి చట్టం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కథ చంద్రబాబు పాలనలో ఎస్సీ వర్గీకరణ పై తెచ్చిన ఆర్డినెన్స్ వల్ల మాదిగ ఉప కులాలకు 22,500 ఉద్యోగాలు వచ్చి మేలు జరిగిందని, ఇప్పటి ప్రభుత్వంలో తెచ్చిన ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ వల్ల అన్యాయం జరగబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణలో లోపాలను సరిచేసి, సమన్యాయం చేసేలా అసెంబ్లీలో చట్టం చేసేంతవరకు పోరాటం ఆపేది లేదని, మాదిగ జాతి హక్కుల సాధనకై ఈనెల 23వ తేదీన ఒంగోలు, 26న నెల్లూరు, 30న కడప, మే 10న రాజమండ్రి, మే 20న విశాఖపట్నం, మే 30న అమరావతిలో మాదిగ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని, అప్పటికి ప్రభుత్వ స్పందించకపోతే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి, తాడోపేడో తేల్చుకుంటామని వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు చెరుకూరి కిరణ్, దొనకొండ మోషే తదితరులు పాల్గొన్నారు.

## హిందీలో నూరు శాతం ఉత్తీర్ణత

### – ఉపాధ్యాయునికి సన్మానం –



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో చదువుతున్న 30 మంది విద్యార్థులు హిందీ సబ్జెక్టులో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయినిరాలు వరలక్ష్మమ్మ, పాఠశాల సిబ్బంది అభినందించి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. పిచ్చయ్య మాట్లాడుతూ తాను ఉద్యోగంలో చేరినప్పటి నుంచి హిందీ సబ్జెక్టులో విద్యార్థులు నూరు శాతం సాధిస్తున్నారన్నారు. 10వ తరగతి పరీక్షల్లో మామిళ్ళ సమీరా 562 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, దొంత గీతా స్రవంతి 529 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, 527 మార్కులు సాధించి గుండ్రెడ్డి మాధురి తృతీయ స్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయినిరాలు వరలక్ష్మమ్మ తెలిపారు. పాఠశాలకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల సిబ్బంది మిఠాయిలు పంచి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## పది ఫలితాల్లో కేజీబీవి విద్యార్థులు సత్తా




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 38 మంది విద్యార్థులు పరీక్షలు లో ఉత్తీర్ణత సాధించినట పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్ సెవెంటీ పేర్కొన్నారు బుధవారం కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి మార్కులు సాధించిన విద్యార్థులకు సంబరాలు కార్యక్రమం చేపట్టారు ఈ పాఠశాలలో 587 మార్కులు ఎం ఐశ్వర్య 570 మార్కులు వి మమత 560 మార్కులు టీ మల్లేశ్వరి ఈ పాఠశాలలో మూడు ర్యాంకులు సాధించినట్లు ఆమె సందర్భంగా తెలిపారు అలాగే జిల్లాలో కేజీబీవీ పాఠశాలలో మొత్తంలో 28 కేజీబీవీ పాఠశాల ఉండగా అందులో జరుగుమల్లి మండలం మొదటి స్థానంలో కేజీబీవీ పాఠశాల 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మొదటి స్థానం కైవసం చేస్తుందని మరోసారి ఆ పాఠశాల ప్రత్యేక అధికారి 170 ఈ సందర్భంగా తెలిపారు ఎం ఐశ్వర్య స్టేట్ లెవెల్ లో పవన్ లిఫ్టింగ్ అండ్ వైట్ లిఫ్టింగ్ లో గోల్డ్ మెడలు సాధించినట్లు మరోసారి గుర్తు చేశారు అలాగే సాధించిన విద్యార్థులకు పాఠశాల పాదాలు విద్యార్థులకు అభినందనలు తెలిపారు

# ప్రతిభ చాటిన ప్రైవేటు పాఠశాల పది విద్యార్థులు



కురిచేడు, మేజర్‌న్యూస్: 2025 సంవత్సరంలో జరిగిన పదోతరగతి పరీక్షల్లో కురిచేడు మండలంలో 576 మంది హాజరు కాగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయిలో మార్కులు ప్రైవేటు విద్యార్థులు సాధించారు. సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన వెలుతుర్ల కార్తీక్ రెడ్డి 594 మార్కులు, అగ్రహారం తిరుమల పబ్లిక్ స్కూల్‌కు చెందిన కొండ మీద పవన్ 584 మార్కులు సెయింట్ జోసెఫ్ చెందిన వరుకూటి బాలాజీ నాయుడు 583 మార్కులు సాధించారు. భోదనం పాడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వేమ అశ్విని 582 మండలంలో నాలుగు స్థానం సాధించారు. కురిచేడు మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలలు 6 ప్రైవేటు పాఠశాలలు మొత్తం 15 పాఠశాలల నుండి 2025 సంవత్సరాలకు 576 మంది పదో తరగతి పరీక్షలు రాశారు. వారిలో 77శాతం మంది ఉత్తీర్ణ సాధించారు 109 మంది ఫెయిలయ్యారు. ఒక్క కురిచేడు జడ్పీ హైస్కూల్ నందు ఎక్కువ మంది విద్యార్థులు ఫెయిల్యూర్ అయ్యారు అంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ఎలా జరిగిందో అర్థం చేసుకోవాలి. లక్షల్లో జీతాలు తీసుకొని విద్యా బోధన చేసే ఉపాధ్యాయుల వద్ద శిక్షణ పొందిన విద్యార్థులలో పదో తరగతి పరీక్షల్లో తప్పిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని ప్రజలు పెదవిరుస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఉన్నతాధికారులు దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2025 మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మండల పరిధిలోని జరుగుమల్లి కే బిట్రగుంట చిలుకూరుపాడు కామేపల్లి పచ్చవ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పరీక్షలు రాయగా బుధవారం పరీక్ష ఫలితాల్లో విడుదల కావడంతో మంచి మార్కులు సాధించారని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. అందులో వై మురళి మోహన్ 589 మార్కులు సాధించి మండల ఫస్టు ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు ఈ విద్యార్థి సహస్ర ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని గుర్తించారు. అలాగే రెండవ ర్యాంకు జరుగు మల్లీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న మల్లవరపు ప్రణీత 588 మార్కులు సాధించి మండలంలో రెండవ ర్యాంకు సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే కేజీబీవీ పాఠశాల నుంచి ఎం.ఐశ్వర్య 587 మార్కులు సాధించి మండలంలోని తృతీయ స్థానంలో ర్యాంకు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు సాధించి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసీలకు ఉచిత డిఎస్సీ కోచింగ్ ఇవ్వాలి: పైనం మధు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నా నిరుద్యోగులుకు న్యాయం జరగాలంటే కొత్త సిలబస్ ద్వారా డీఎస్సీ ఎగ్జామ్ నిర్వహిస్తున్నందున ప్రకాశం జిల్లాలో డీఎస్సీ కోసం ప్రిపేర్ అవుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు ప్రభుత్వం వారు ఉచిత కోచింగ్ ఇప్పించాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పైనం మధుబాబు డిమాండ్ చేశారు. అదేవిధంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రభుత్వం వారు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళికపై గ్రామసభ




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రజా భాగస్వామ్యం ప్రకృతి వ్యవసాయం కింద 2025 26 సంవత్సరానికి సంబంధించి ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక గ్రామసభ స్థానిక మండలం పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ గురించి రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి మహిళ సంఘంలో ఉన్న మహిళలందరూ కూడా ఇంటి దగ్గరే ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ వేసుకొని వాటి ద్వారా పండిన కూరగాయలు తినడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. దీని వలన భూమి ఆరోగ్యం ఉండటమే కాక తక్కువ ఖర్చుతో రసాయనిక రహిత నాణ్యమైన ఉత్పత్తులను పండించవచ్చు అన్నారు ప్రతి రైతు తన భూమిలో ప్రధాన పంటకు ముందుగా నవధాన్యాలు వేయడం వలన భూమిలో పోషక పదార్థాలు కర్బన శాతం పెరిగి ప్రధాన పంటలో అధిక దిగుబడులు వచ్చి నవధాన్యాలు సాగుతూ మనుపటి కంటే రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చు అన్నారు అనంతరం గ్రామంలో మూడు సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు సుబ్బారెడ్డి వెంకట శేషయ్య కు సాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉజ్వల, సహాయకులు శ్రీనివాసులు, రామ్కుమార్ రెడ్డి, రైతు శివకోటిరెడ్డి, వ్యవసాయ సిబ్బంది రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మీ, ధనలక్ష్మి, కిరణ్, అమూల్య, మధు, కోమలి, అనుపమ, రైతులు పాల్గొన్నారు.

## కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల పెయింటింగ్ కార్యక్రమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విద్యాభ్యాసంలో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమంలో మూడవరోజు బుధవారం పెయింటింగ్ కార్యక్రమం యన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఇంచార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శీలంవారిపల్లె గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ భవనం శుభ్రంచేసి రంగులు వేశారు. అనంతరం గ్రామంలో గ్రామస్థులతో విద్యార్థులు మాట్లాడుతూ జాతీయసేవా పథకం కార్యక్రమంలో గ్రామస్థులు తమ సహకారం అందించాలని గ్రామాన్ని దత్తత తీసుకుని ప్రజలకు కళాశాల తరపున సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాల పదోతరగతి పరీక్షా ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత వచ్చిందని బుధవారం ఎంఈవో తెలిపారు.కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు.67 మంది పరీక్షలు రాయగా 62 మంది ఉత్తీర్ణత సాధించారు. కంబాల నాగ సాయి చరణ్ తేజ 590 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ



మార్కులు సాధించగా, మాదాల హేమ స్రవంతి 586 మార్కులు, బత్తుల అభిరామ్ 569మార్కులు సాధించారు. 18 మంది 500లకు పైగా మార్కులు సాధించారు. మండలంలో మొత్తం 402 విద్యార్థులు పరీక్షలు రాయగా 334 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.